

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

రికార్డు ఛేదనతో మురిసిన ముంబై



సంపుటి : 14 సంచిక : 90 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 30-03-2026 పేజీలు : 12 వెల : 03/-


## అక్రమ మైనింగ్ ఆరోపణలపై కేటీఆర్ ఫైర్

**- మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ - హౌస్ కమిటీ లేదా న్యాయ విచారణ కోరుతూ హెచ్చరిక - గవర్నర్‌ను కలుస్తామని, ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం**



రాష్ట్రంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని ఆరోపిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ అసెంబ్లీ వద్ద గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో నిరసన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాసనసభ పక్ష ఉపనేత హరీష్ రావు ఆధారాలతో సహా ఒక మంత్రి కుటుంబానికి చెందిన సంస్థ అక్రమ మైనింగ్‌కు పాల్పడిందని బయటపెట్టారని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వ డాక్యుమెంట్ల ఆధారంగానే ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా తప్పించుకుంటోందని విమర్శించారు. ఇతర సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకున్న ప్రభుత్వం, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై మాత్రం చర్యలు తీసుకోవడంలేదని కేటీఆర్ ప్రశ్నించారు. మంత్రి కుటుంబానికి చెందిన సంస్థ కావడం వల్లనా, లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఉండడం వల్లనా చర్యలు తీసుకోవడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యల్లో విరుద్ధతలు ఉన్నాయని విమర్శించారు. అక్రమ మైనింగ్ వ్యవహారాన్ని కేవలం చిన్న మొత్తంగా చూపించడం సిగ్గుచేటని కేటీఆర్ అన్నారు. అధికారుల దాడుల్లో బయటపడిన వివరాలను ప్రస్తావిస్తూ, రెండున్నరేళ్లలో జరిగిన అవినీతి పరిమాణం భారీగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన మైనింగ్ ఆదాయంలో భారీ లోటు ఉందని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై సభా సంఘం ఏర్పాటు చేసి మంత్రి, ముఖ్యమంత్రి సహా అందరి పాత్రలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో ఓబులాపురం మైనింగ్ కేసులో హౌస్ కమిటీ ఏర్పాటు చేసినట్లే ఇప్పుడు కూడా పారదర్శక విచారణ జరపాలని కోరారు. అవసరమైతే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని సూచించారు. ప్రభుత్వం తప్పు చేయకపోతే భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ అన్నారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని, అవసరమైతే ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా తీసుకెళ్తామని హెచ్చరించారు. మంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి

**భవిష్యత్ టిడిపిదే- కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన**

**పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు**




గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిందన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019-24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు.

## అక్రమ మైనింగ్ తెలంగాణలో రాజకీయ ఉద్రిక్తత



తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసే వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్‌లో పాల్గొన్నారని ఆరోపిస్తూ, ఈ విషయం ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు స్పష్టమైందన్నారు. టీవీల్లో వెలువడిన సమాచారంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కూడా ఈ అంశం బహిర్గతమైందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిపోయిందని, డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని హరీష్ రావు విమర్శించారు.

## టారిఫ్ కిక్



భారత, అమెరికా వాణిజ్య ఒప్పందం స్టాక్ మార్కెట్లలో ఉత్సాహాన్ని ఉరకలెత్తించింది. గత కొన్ని నెలలుగా ఎలాంటి ఉత్సాహం లేకుండా స్తబ్దంగా పడి ఉన్న బుల్ ఒక్కసారిగా రంకెలేసింది. ఫలితంగా... ఇంట్రాడేలో సెన్సెక్స్ 4,205 పాయింట్లు అప్ భారత, అమెరికా వాణిజ్య ఒప్పందం స్టాక్ మార్కెట్లలో ఉత్సాహాన్ని ఉరకలెత్తించింది. గత కొన్ని నెలలుగా ఎలాంటి ఉత్సాహం లేకుండా స్తబ్దంగా పడి ఉన్న బుల్ ఒక్కసారిగా రంకెలేసింది. ఫలితంగా మంగళవారం ఈక్విటీ, కరెన్సీ మార్కెట్లు కనివిని ఎరుగని రీతిలో లాభపడ్డాయి. ఎంతో కాలంగా మార్కెట్లు ఈ శుభవార్త కోసమే ఎదురు చూస్తుండడం ఇందుకు కారణం. కొద్ది రోజుల వ్యవధిలోనే రెండు ప్రధాన డీల్స్‌ను భారత్ ఖరారు చేసుకోవడం బుల్ ఆపరేటర్లకు ఎనలేని ఉత్సాహాన్ని అందించింది. వారి నుంచి అందిన కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 2,072.67 పాయింట్లు లాభపడి 83,739.13 వద్ద ముగిసింది. ఒక దశలో సెన్సెక్స్ 4,205.27 పాయింట్లు లాభపడి ఇంట్రాడే గరిష్ఠ స్థాయి 85,871.73 పాయింట్లను తాకింది. నిఫ్టీ కూడా అదే జోరు కొనసాగిస్తూ ఇంట్రాడేలో 1,252.8 పాయింట్ల లాభంతో 26,341.20 స్థాయిని తాకింది. చివరికి 639.15 పాయింట్ల లాభంతో 25,727.55 వద్ద ముగిసింది. బీఎవీసఈలో 3,304 షేర్లు లాభాలతో ముగియగా 981 షేర్లు మాత్రం నష్టపోయాయి. 137 షేర్లు ఎలాంటి మార్పు లేకుండా స్థిరంగా నిలిచాయి. స్పెషాలిటీ కెమికల్స్, ఆటో విడిభాగాలు, ఫార్మా, ఐటీ రంగాల షేర్లు ర్యాలీలో పాల్గొన్నాయి.

## సౌదీ యువరాజుతో ప్రధాని మోడీ చర్చలు



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోడీ శనివారం యువరాజు, సౌదీ అరేబియా ప్రధాని ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్లో చర్చించారు. నౌకల రవాణా స్వేచ్ఛగా జరిగేలా చూడాల్సిన ఆవశ్యకతను అంగీకరించారు. ప్రాంతీయ ఇంధన వసతులు, లక్ష్యాలపై జరుగుతున్న దాడులను భారత్ ఖండిస్తోందని పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. నౌకలు ప్రయాణించే మార్గాలను తెరిచి వుంచి, సురక్షితంగా వుండేలా చూడాల్సి వుందన్నారు. ఈ విషయమై ఇరువురు నాయకుల మధ్య అంగీకారం నెలకొందన్నారు. సౌదీ అరేబియాలోని భారతీయుల భద్రతకు, సంక్షేమానికి వారు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత సౌదీ యువరాజుతో ప్రధాని ఫోన్లో చర్చలు జరపడం ఇది రెండవసారి.

## వృద్ధాప్య పింఛను పెంపు



ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలుకు రూ.8 వేల కూపన్‌డిఎంకె మేనిఫెస్టో విడుదల వృద్ధాప్య పింఛను రూ.2 వేలకు పెంచుతున్నామని, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలుకు రూ.8 వేల కూపన్ అందజేస్తామని తమిళనాడు అధికార పార్టీ డిఎంకె హామీ ఇచ్చారు. డిఎంకె ఎన్నికల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధ్యక్షులు ఎంకె స్టాలిన్ సీనియర్ నాయకులతో కలిసి పార్టీ ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో ఆదివారం విడుదల చేశారు. 'ఇల్లతరసి పథకం'ను ప్రకటించారు. ఈ పథకం కింద వాషింగ్ మిషన్, టివి, గ్రైండర్, ఫ్రిజ్, మిక్సి, మైక్రోవేవ్ ఓవెన్, ఇండక్షన్ స్టవ్ వంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తమ సమీప దుకాణాల్లో కొనుగోలు చేసుకోవడానికి గృహిణులకు రూ.8 వేల కూపన్లు ఇవ్వనున్నారు. ఆదాయపు పన్ను పరిధిలోకి రాని గృహిణులందరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. మహిళా కుటుంబ పెద్దల కోసం ఉద్దేశించిన 'కళైజ్ఞర్ మంగళిర్ ఉరిమై తోగై' పథకాన్ని రూ.1,000 నుంచి రూ.2,000కు పెంచుతున్నట్లు ప్రకటించారు. కొత్త పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం వద్ద నిధులు ఉంటాయా అనే విలేకరుల ప్రశ్నకు స్టాలిన్ సమాధానం ఇస్తూ '2021 ఎన్నికల్లోనూ ఇలాంటి సందేహాలే వ్యక్తం చేశారు.

## తెలంగాణలో గోసంరక్షణకు పక్కా ప్రణాళికలు



తెలంగాణలో గోవుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గోసంరక్షణకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్కేపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ముఖ్యమైన ఆలయాల సమీపంలో కూడా గోశాలలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎం తెలిపారు.

## ఘనంగా డిసిఐ గోల్డెన్ జూబ్లీ వేడుకలు



డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (డిసిఐ) ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పోర్టులు, షిప్పింగ్ అండ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద్ సోనోవల్, కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ సహాయ మంత్రి శాంటాను ఠాకూర్ వర్చువల్‌గా హాజరయ్యారు. వారు తమ సందేశాన్నించారు. దేశ సముద్ర రంగ అభివృద్ధిలో డిసిఐ సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. 1976లో స్థాపించిన డిసిఐ గత ఐదు దశాబ్దాలుగా దేశంలోని ప్రధాన పోర్టులకు నిర్వహణ, క్యాపిటల్ డ్రెడ్జింగ్ సేవలు అందిస్తోందని, ప్రస్తుతం దేశంలోని మొత్తం డ్రెడ్జింగ్ కార్యకలాపాల్లో దాదాపు 80 శాతం పనులను నిర్వహిస్తూ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్, డిసిఐ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు మాట్లాడుతూడ దేశ పోర్టులు, సముద్ర మౌలిక వసతుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోన్న డిసిఐ రూ.3,000 కోట్ల టర్నోవర్ లక్ష్యంతో భవిష్యత్ విస్తరణ ప్రణాళికలను రూపొందించుకుందని తెలిపారు.

## వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం నాకు లేదు: వైఎస్ షర్మిల



కడప: వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి వెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**పాత కల్లూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నాడు కల్లూరు అర్బన్ 33వ వార్డు పరిధిలోని పాత కల్లూరులో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమ విశేషాలు: నివాళులు: తొలుత పాత కల్లూరులోని తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జెండా ఆవిష్కరణ: అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, టీడీపీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కేక్ కటింగ్: పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో భాగంగా పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆమె కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే ప్రసంగం: ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన తెలుగుదేశం పార్టీ, నేడు 44వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషదాయకమని అన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక 33వ వార్డ్ టీడీపీ నాయకులు, నియోజకవర్గ ముఖ్య నేతలు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజులపల్లెలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజుపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 4వవార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ప్రధాన అర్చకులు నరసింహ బృందం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, గరుడ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ నిర్వహకులు వెంకట నారాయణ రెడ్డి ,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ.. 30వ తేదీ వాస్తు పూజ, శ్రీ మహా సుదర్శన హోమం, 31న శ్రీ శ్రీనివాస దివ్య అనుగ్రహ హోమం, ఎదురు కొల్లు, ఏప్రిల్ 1వ తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం తిరువీధి సేవ ( గ్రామోత్సవం) 2వ తేదీన చక్రస్నానం, ధ్వజ అవరోహణం శ్రీ పుష్ప యాగంతో ఈ బ్రహ్మోత్సవాలు ముగిస్తాయి అన్నారు.ఈ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయన్నారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు.

# టిటిడికి రూ.2 కోట్లు విరాళం

**తిరుమల : పల్లె వెలుగు మార్చి 29:**



విశాఖపట్నానికి చెందిన దేవి ఫిషరీస్ సంస్థ ఆదివారం టిటిడి శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. 1,01,25,000 విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఆ సంస్థ డైరెక్టర్లు ఇంద్రనీల్ చిట్టూరి, మహేంద్ర యార్లగడ్డ తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డిడిని అందజేశారు. బెంగుళూరుకు చెందిన బిల్వ ఇన్‌ఫ్రా సంస్థ టిటిడి బర్డ్ ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేసింది.

# మద్యం మత్తులో పైశాచికత్వం -అత్త ను పొడిచి చంపిన అల్లుడు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 29:**





మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి పైశాచికత్వంగా ప్రవర్తించి అత్తను కిరాతకంగా పొడిచి చంపిన ఓ కిరాతకుడి ఉదంతమిది. గ్రామస్తుల కథనం మేరకు సంఘటనకు సంబంధించి పూర్వాపురాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామానికి చెందిన కొప్పుల సునీల్ అనే వ్యక్తి భార్య ఆదిలక్ష్మి అలియాస్ ఎస్తేరుతో తరచూ గొడవ పడుతూ ఉండేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి 11 గంటల సమయంలో తప్పతాగి భార్యను కత్తి తో పొడిచి చంపేందుకు వెంటపడ్డాడు. సునీల్ భార్యది అదే గ్రామం కావడంతో భర్త నుండి తప్పించుకొని పుట్టింటికి చేరుకుంది. సునీల్ అక్కడికి కూడా చేరుకొని తన భార్యను ఇంటికి పంపాలని అత్త పసుపు ల కళావతి తో గొడవకు దిగాడు. ఈ విషయంపై అత్త అడ్డు చెప్పడంతో పైశాచికంగా ఆమెపై దాడి చేసి కత్తితో నాలుగు పోట్లు పొడిచారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక మహిళలు కొందరు సునీల్ కు దేహశుద్ధి చేశారు. స్పృహ కోల్పోయిన కళావతిని చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందింది. ఎస్ఐ జగన్మోహన్ పోలీసు సిబ్బందితో రాత్రికి రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని ఈ విషయంపై విచారణ జరుపుతూ ఉన్నారు. భర్తను కోల్పోయి కూలి పనులు చేసుకుంటూ.... కడమలకాలువ గ్రామానికి చెందిన పసుపుల కళావతి భర్త పది సంవత్సరాల క్రితమే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అతి పేద కుటుంబానికి చెందిన పశుపు ల కళావతి ఈ క్రమంలో బతుకు బండిని లాగించేందుకు తన ఇద్దరు ఆడపిల్లలు మరో కొడుకును పోషించేందుకు కూలి పనులు చేసుకుంటూ బ్రతుకుతూ ఉంది. కళావతి పెద్దకూతురైన ఎస్తేరును కొప్పుల సునీల్ రెండు సంవత్సరాల క్రితమే ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని తెలుస్తోంది. పెయింటర్ వృత్తిపై బతుకుతున్న సునీల్ కు ఇరువురు సంతానం కలిగారు. పెయింటర్ పని చేస్తూనే తాగుడు వ్యసనానికి సునీల్ బానిస అయిపోయాడు. పెయింటర్ పని చేస్తూ తప్ప తాగి ఇంటికి వచ్చి తరచూ భార్యతో గొడవ పడుతూ ఉండేవాడని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితులలో శనివారం రాత్రి భార్యతో గొడవపడి భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించాడు. దీనికి అత్త అడ్డు రావడంతో విచక్షణ కోల్పోయి అత్త కళావతిని దారుణంగా పొడిచి చంపాడు. భర్త పైశాచికత్వానికి పశువుల కళావతి బలి కావడంతో ఆమె కూతురు ఎస్తేరు ఇద్దరు పిల్లలతో అనాథ అయిపోయింది. తల్లిని కోల్పోవడంతో ఆమె కూతురు స్పందన, కొడుకు అంబేద్కర్ అనాథలైపోయారు. ఓ తాగుబోతు ప్రవర్తన కారణంగా రెండు కుటుంబాలు వీధిన పడ్డ పరిస్థితిలు ఏర్పడ్డాయి. జరిగిన సంఘటనపై కడమలకాలవ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు కడమల కాలువ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను నిర్వహిస్తూ ఉన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఉండటంతో మందుబాబులకు అందుబాటులో మందు యదేచ్ఛగా దొరుకుతుంది. గ్రామంలో బెల్టు షాపులను వెంటనే ఎత్తివేసే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని మహిళలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు. కడమల కాల్వ గ్రామం తో పాటు మిగతా గ్రామాలలో కూడా బెల్ట్ షాపులు యదేచ్ఛగా బహిరంగంగా కొనసాగుతూ ఉన్నాయి.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం





**ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

**జిల్లా జట్టుకు ఎంపికైన వారు జూన్ నెలలో గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు: జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి.**

**చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ చైర్మన్ రాజేష్ సౌజన్యంతో ఆదివారం స్థానిక ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో 15 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుముడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ల తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక టోర్నమెంట్లు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ వెంకటరావు, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను సన్మానించిన ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 29:**



తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆత్మకూరులో సీనియర్ కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బండి ఆత్మకూరుకు చెందిన నజీర్ అహ్మద్, కోడి పుల్లయ్య, సింగవరం రామసుబ్బయ్య, అబ్దుల్ కలాం లను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సన్మానించారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూ కార్యకర్తలుగా నేటికీ పనిచేస్తున్న మీ సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని బుడ్డా వ్యాఖ్యానించారు. బండి ఆత్మకూరు మండలం తో పాటు వెలుగోడు ఆత్మకూరు ప్రాంతాలకు చెందిన సీనియర్ కార్యకర్తలను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. ఇదిలా ఉండగా మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో స్థాపించిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నంద్యాల ఐఎంఏ, కర్నూలు కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు







సదస్సులో ప్రసంగించిన కర్నూలు కిమ్స్ కడల్స్ తల్లి,చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

చిన్నపిల్లల వైద్యంలో వివిధ అంశాలపై ప్రసంగించిన చిన్నపిల్లల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రసూన, చిన్నపిల్లల క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రవికిరణ్, నవజాత శిశువుల వైద్య నిపుణులు డాక్టర్ అబ్దుల్ నవీద్.భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి కడల్స్ తల్లి,చిన్నపిల్లల వైద్య విభాగం సహకారంతో స్థానిక ప్రైవేట్ హోటల్ సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,జాతీయ ఐ.ఎం.ఏ. కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు. కర్నూలు కిమ్స్ ఆసుపత్రి చిన్నపిల్లల శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డాక్టర్ సాయి ప్రసూన చిన్నపిల్లలలో మూత్ర వ్యవస్థ శస్త్ర చికిత్సలు, చిన్నపిల్లల అత్యవసర చికిత్సలో నూతన విధానాలపై డాక్టర్ రవి కిరణ్ , నవజాత శిశువుల వైద్య చికిత్సలో ఆధునిక విధానాలపై డాక్టర్ అబ్దుల్ నవీద్ లు మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరపున జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల ఐ.ఎం.ఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, కిమ్స్ ఆసుపత్రి పరిపాలన సిబ్బంది నందయ్య,ఫయాజ్ అహ్మద్,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# నంద్యాలలో మిన్నంటిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు













ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఘనంగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు, సీనియర్ నాయకులకు సన్మానం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పార్టీకి జై కొడుతూ ఉత్సాహంగా సాగారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ర్యాలీ అనంతరం పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం తెలుగుదేశం పార్టీ అని అన్నారు . "పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నందమూరి తారకరామారావు గారు 44 ఏళ్ల క్రితం ఈ పార్టీని స్థాపించారని . నాటి నుండి నేటి వరకు టీడీపీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు . "నాడు ఎన్టీఆర్ వేసిన పునాదిపై, నేడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని . సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు . నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని . కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను మోసిన కార్యకర్తలే మా బలం. వారి త్యాగాల వల్లే పార్టీ నేడు ఈ స్థాయిలో ఉందని . సీనియర్ నాయకుల అనుభవం, యువ నాయకత్వ ఉత్సాహం కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రతి కార్యకర్త పనిచేయాలని . ఎన్టీఆర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణతో, నిబద్ధతతో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న పలువురు టిడిపి సీనియర్ నాయకులను మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి వారితో కలిసి భోజనం చేశారు . పార్టీ అభివృద్ధిలో వారి పాత్ర చిరస్మరణీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దిదేకుల దస్తగిరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొప్పుల శివ నాగిరెడ్డి, కంచర్ల సురేష్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, జైనాబి, శ్రీదేవి, నాగార్జున, దేవస్థానాల చైర్మన్లు చలం బాబు, డాక్టర్ అనిల్ కుమార్, బెండకాయల ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో మిన్నంటిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు



ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్. ఘనంగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు, సీనియర్



నాయకులకు సన్మానం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్బాముగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణతో, నిబద్ధతతో పార్టీని నమ్ముకుని పనిచేసిన కానాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మదార్ సా ని మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.

# ప్రమాద బాధితులకు ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే బుడ్డా





మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన షేక్ మంటి నూనె ఇమామ్ ఖాసిం, హుస్సేన్ వలీలు వేరువేరు ప్రమాదాల్లో ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆదివారం ఆత్మకూరులో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు చొప్పున రూ.10 లక్షలు ప్రమాద బీమా నగదు బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి చొరవతో ఇప్పించినందుకు ఎమ్మెల్యే, సొసైటీ చైర్మన్లకు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.?

# నల్లమల్లలో మంటలను అదుపు చేసిన అటవీ సిబ్బంది





మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రం వెనక భాగంలోని శనివారం రాత్రి నల్లమల అడవి ప్రాంతంలో రాసుకున్న అగ్గి రవ్వలు క్రమేనా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న మహానంది డిఆర్ఓ హైమావతి, సిబ్బందితో పాటు, నంద్యాల అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ పరిస్థితిని గోస్పాడు ఎస్ఐ సుధాకర్ రెడ్డి, మహానంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

# బాధితునికి ప్రమాద బీమా నగదు అందజేసిన ఎమ్మెల్యే



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మీదేవి రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆదివారం ఆత్మకూరులో ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 5 లక్షల ప్రమాద బీమా నగదు బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి చొరవతో ఇప్పించినందుకు ఎమ్మెల్యే, మౌలిశ్వర్ రెడ్డిలకు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డోన్‌లో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఎన్టీఆర్ ఆశయాలే మనకు మార్గదర్శకం: ఎమ్మెల్యే**





పల్లె వెలుగు -డోన్

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం డోన్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత ఆయన పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సిద్ధాంతాలే మన బలం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది పల్లె ప్రజల సంక్షేమం కోసం ఉద్భవించిన ఒక గొప్ప సామాజిక ఉద్యమం అని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలు నేటికీ ప్రజలకు వెలుగు చూపే మార్గదర్శకాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులైన రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు మరియు వ్యవసాయాభివృద్ధి కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. "నాయకుల వల్ల కాదు, కార్యకర్తల అంకితభావం వల్లే పార్టీ బలపడుతుందని కార్యకర్తల కష్టం, సేవా భావమే మాకు అసలైన స్ఫూర్తి అన్నారు. కార్యకర్తలకు గౌరవం.. ఆత్మీయ ఆలింగనం కార్యక్రమంలో భాగంగా పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా శ్రమిస్తున్న సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఆత్మీయంగా భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వెంటనే స్పందించడమే కార్యకర్తల ప్రధాన లక్ష్యం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కసాగారం లక్ష్మిరెడ్డి, వలసల రామకృష్ణ,ఫణి రాజ్, కేశవయ్య గౌడ్, కుమ్మరి సుధాకర్,సుదర్శన్, రాఘవేంద్ర గౌడ్,శేష్ పణి గౌడ్, డిష్ శ్రీను, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రపల్లిలో పసుపు పండుగ లిలిఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**





పల్లె వెలుగు -ప్యాపిలి

మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సేవకే అంకితమై ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని, కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. ఉత్సాహంగా ఎద్దుల బండ్ల లాగుడు పోటీలు: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చంద్రపల్లిలో నిర్వహించిన ఎద్దుల బండ్ల లాగుడు పోటీలను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. భక్తి, సాంస్కృతిక వాతావరణం మధ్య జరిగిన ఈ పోటీలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి పండుగలు మరియు పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలంలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గాజులపల్లె, మసీదుపురం గ్రామాల్లో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి, పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీశైలం మాజీ ధర్మకర్త రవి స్వామి, లక్ష్మీనారాయణ, ఒంటెద్దు ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దోపిడి దొంగ దొంగలించాడు దొరికిపోయాడు









పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

అంతర్రాష్ట్ర దోపిడి దొంగ జల్సాలకు అలవాటుపడి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ మరియు నంద్యాల1 టౌన్ పోలీస్ స్టేషన్ల పరిదిలో దొంగతనాలకు పాల్పడిన దొరికిపోయాడు. అంతర్రాష్ట్ర దోపిడి దొంగను పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి 42 తులాల బంగారు ఆభరణాలు స్వాదినం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అంతర్రాష్ట్ర దొంగ పై ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 106/2025 యు/ఎస్ 331 (3), 305 (ఎ) బి ఎం ఎస్ యాక్ట్, నంద్యాల -1 టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 32/2025 యు/ఎస్ 331 (3) 305 బి ఎన్ ఎస్ యాక్ట్ ముద్దాయి:- సోహైల్ ఖాన్ ఏ సమీర్ ఖాన్ ఏ షోహైబ్ బిన్ మునాఫ్ ఖాన్ ఏ జహీర్ ఖాన్, వయస్సు 38 సంవత్సరాలు, తండ్రి పేరు మునాఫ్ ఖాన్, ఇలియాస్ మసీదు దగ్గర, గెద్దలహళ్లి, వినాయక నగర్, నాగవార, బెంగళూరు నార్త్ అని తెలిపారు. అరెస్ట్ చేసిన ప్రదేశం:- ఆత్మకూర్ నుండి వెలుగోడుకు వెళ్ళుదారిలో వెలుగోడు వద్ద గల ఎస్ ఆర్ బి సి కెనాల్ ప్రక్కన దొంగను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. రికవరీ కాబడిన సొత్తు వివరాలు:- ఆత్మకూరు కేసులో బంగారు కాసుమాల సుమారు 10 తులాలు, బంగారం లాంగ్ చైన్ మరియు కమ్మలు సుమారు 7తులాలు, బంగారు చిన్న హారం కమ్మలు సుమారు 5 తులాలు, బంగారు రాళ్ళ గాజులు సుమారు 6 తులాలు, రెండు బంగారం బ్రాస్ లెట్స్ సుమారు 4 తులాలు, ఒక పెద్ద బంగారు నెక్లెస్ సుమారు 4 తులాలు, బంగారు కెంపుల పథకం చైన్ - సుమారు 3½ తులాలు తూకం మొత్తం బంగారు ఆభరణాల తూకం సుమారు 40 తులాలు. నంద్యాల 1 టౌన్ కేసులో 4 బంగారు కమ్మలు, 3 బంగారు రింగులు రెండు బంగారు చెవి దుద్దులు రెండు కేసులలో కలిపి మొత్తం 42 తులాల బంగారు ఆభరణాలు(విలువ సుమారు 65 లక్షలు ) సీజ్ చెయ్యడమైనది అని తెలిపారు.2025వ సంవత్సరము లో ఆత్మకూర్ మరియు నంద్యాల - 1 టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పగటిపూట కన్నపు దొంగతనాలకు పాల్పడుతూ పోలీస్ లకు దొరకకుండా తప్పిశీచుకొని తిరుగుతున్న సోహైల్ ఖాన్ ఏ సమీర్ ఖాన్ ఏ షోహైబ్ బిన్ మునాఫ్ ఖాన్ ఏ జహీర్ ఖాన్, వయస్సు 38 సంవత్సరాలు, తండ్రి పేరు మునాఫ్ ఖాన్, ఇలియాస్ మసీదు దగ్గర, గెద్దలహళ్లి, వినాయక నగర్, నాగవార, బెంగళూరు నార్త్ దగ్గర నం.01లో నివాసం అనువ్యక్తిని ఈ దినము అనగా 29.03.2026వ తేది నంద్యాల జిల్లా ఆత్మకూర్ నుండి వెలుగోడుకు వెళ్ళుదారిలో వెలుగోడు వద్ద గల ఎస్ ఆర్ బి సి కెనాల్ ప్రక్కన గల చెట్ల క్రింద అదుపులోకి తీసుకొవడం జరిగింది జల్సాలకు అలవాటు ఆత్మకూర్ మరియు నంద్యాల టౌన్ నందు పగటి పూట కన్నపు దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును వెలుగోడు దగ్గర గల ఎస్ ఆర్ బి సి కెనాల్ దగ్గర దాచిపెట్టినాడు.ఇతనిపై గతంలో కూడా కుప్పం మరియు పెనుకొండ మరియు కర్ణాటక రాష్ట్రంలోని పెన్షన్ మొహాళ్ల పోలీస్ స్టేషన్ పరిదిలలో కేసులు ఉన్నాయి. పెన్షన్ మొహాళ్ల పోలీస్ స్టేషన్ లోని కేసులలో జైలుకు వెళ్ళి వచ్చినాడు. ఇతను చాలా రోజుల నుండి ఆత్మకూర్ మరియు నంద్యాల కేసులలో ముద్దాయి అయినప్పటికి ఎవరికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతు నేరములు చేస్తూ ఉన్నాడు. పై కేసులను చేదించేందుకు కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ మరియు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, ఆత్మకూర్ సబ్ డివిజన్ డి ఎస్ పి ఆర్.రామంజీనాయక్ ఆద్వర్యంలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ ా. మహేశ్వర రెడ్డి, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ , ఆత్మకూర్ ఎస్ ఐ, డి.వి. నారాయణ , ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెచ్ సి -2641 పి సి-2433, మరియు సి సి ఎస్ సిబ్బంది హెచ్ సి-1038, పి సి ఎస్: 344, 2944, 1822 మరియు పి సి 3057 లు ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయి కొరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు చర్యలు చేపట్టి ముద్దాయిని అరెస్ట్ చెయ్యడం జరిగింది. దొంగతనం కేసులో ముద్దాయిని కనుగొని అరెస్ట్ చేయుటలో కృషిచేసి పై సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# 44 ఏళ్ల పసుపు పండుగ: బడుగుల గుండెల్లో 'ఎన్టీఆర్' ప్రభంజనం

**9 నెలల్లోనే ఢిల్లీ పీఠాన్ని కదిలించిన చైతన్య రథానికి నేటితో 44 వసంతాలు**



పల్లె వెలుగు -ప్యాపిలి

తెలుగు రాజకీయం అంటే 'ఆయన'కు ముందు, 'ఆయన'కు తర్వాత అని చరిత్ర సాక్ష్యం చెబుతోందని డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి కబడ్డి పోటీల విజేతలకు బహుమతులు అందించారు. అదేవిధంగా పార్టీ టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ 1982 మార్చి 29న ఒక ఆశయం కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ, నేడు 44వ వసంతంలోకి అడుగుపెడుతోంది. వెండితెర వేల్పుగా కోట్లాది మంది గుండెల్లో కొలువైన నందమూరి తారక రామారావు, కేవలం తొమ్మిది నెలల కాలంలోనే ప్రాంతీయ పార్టీ జెండాను ఢిల్లీ ఎర్రకోటపై రెపరెపలాడించిన వైనం భారత రాజకీయాల్లోనే ఒక అద్భుతం. ఆత్మగౌరవ నినాదంతో ప్రభంజనం తెలుగు వారి ఆత్మగౌరవం దెబ్బతిన్న వేళ, "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అన్న నినాదంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. అప్పటి వరకు రాజకీయాలకు ఆమడ దూరంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేశారు. కేవలం 9 నెలల స్వల్ప వ్యవధిలో కనీవినీ ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చి, అప్పటి ఏకఛత్రాధిపత్యానికి చరమగీతం పాడారు. బడుగుల పక్షపాతి.. విప్లవాత్మక పథకాలు ఎన్టీఆర్ అంటే కేవలం ఒక ముఖ్యమంత్రి కాదు, అనగారిన వర్గాల గొంతుక. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు సామాజిక మార్పుకు నాంది పలికాయి:రూ. 2 లకే కిలో బియ్యం: ఆకలి లేని సమాజం కోసం ఆయన వేసిన బలమైన పునాది.పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు: గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులను పీడిస్తున్న భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి, పేదలకు విముక్తి కలిగించారు.మండల వ్యవస్థ: పరిపాలనను సామాన్యుడి ముంగిటకు తెచ్చారు.మహిళా సాధికారత: ఆస్తిలో సమాన హక్కు కల్పించి, మహిళా వర్సిటీని స్థాపించి మహిళల గౌరవాన్ని పెంచారు.ఢిల్లీ స్థాయిని శాసించిన ధీశాలిప్రాంతీయ పార్టీ అంటే కేవలం రాష్ట్రానికే పరిమితం కాదని, కేంద్రంలో చక్రం తిప్పగల శక్తి ఉందని నిరూపించిన ఘనత ఆయనదే. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా ప్రాంతీయ పార్టీని నిలబెట్టి, జాతీయ రాజకీయాల్లో తెలుగువాడి సత్తా చాటారు. నేషనల్ ఫ్రంట్ స్థాపనలో కీలక పాత్ర పోషించి, దేశ ప్రధానులను నిర్ణయించే స్థాయికి ఎదిగారు.నేడు 44వ పుట్టినరోజు వేడుకలుఈరోజు పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న వేళ, తెలుగు రాష్ట్రాల్లో పసుపు పండుగ వాతావరణం నెలకొంది. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడిగా ఎన్టీఆర్ కీర్తి అజరామరం. 44 ఏళ్ల క్రితం ఆయన వెలిగించిన చైతన్య జ్యోతి నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

# ఘనంగా ఏఐటీయుసి బేతంచర్ల మండల రెండవ మహాసభ





**పల్లెవెలుగు (మార్చి 29):---**

కార్మికుల హక్కులను కాలరాస్తే ప్రభుత్వ పతనానికి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమేనని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హెచ్చరించారు, పట్టణంలోని పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల నందు ఏఐటీయూసీ కార్మిక సంఘం బేతంచర్ల రెండవ మండల మహాసభను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఏలియా అధ్యక్షతన నిర్వహించారు ఈ మహాసభ కి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు పి.సుంకయ్య, ఎన్.రంగనాయుడు, మండల కార్యదర్శి భార్గవ్.యన్న హాజరయ్యారు, మహాసభల ప్రారంభ సూచికగా ఏఐటియుసి అరుణ పథకాన్ని పి.సుంకయ్య ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ...ఏఐటీయూసీ భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం, భారత కార్మిక హక్కుల సాధనకై కార్మిక వర్గ పోరాటాల నుండి 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్, జవహర్ లాల్ నెహ్రూ ల నాయకత్వంలో సామ్యవాద రాజ్య స్థాపన లక్ష్యంగా, అంతర్జాతీయ కార్మిక వర్గ శ్రేయస్సు ధ్యేయంగా ఆవిర్భవించిన కార్మిక సంఘం ఎఐటియుసీ, దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు పోరాటాలు నిర్వహించిన సంఘం ఏఐటియుసీ, కార్మిక హక్కుల కొరకు, జీవన మెరుగుదల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఫలితంగా దేశంలో అనేక కార్మిక చట్టాల రూపకల్పన జరిగిందని, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 విధానాన్ని తీసుకురావడం చాలా దారుణం అన్నారు, జిల్లా విభజన తర్వాత గత మూడు సంవత్సరాల కాలంలో కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను చేపట్టి కార్మికులకు ఉద్యోగులకు ఏఐటియుసి ఎర్రజెండా అండగా నిలబడి పోరాటం చేసిందని రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించేందుకు నందికొట్కూరులో ఏప్రిల్ 6,7 తేదీలలో జరిగే ఏఐటీయూసీ జిల్లా ప్రధమ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకొని వచ్చి కార్మిక హక్కులను హరించారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పారని కార్పొరేట్లకు కొమ్ముగాస్తు 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 12 గంటలు పని చేయాలని అతివేగంగా చట్టాన్ని తీసుకురావడం కార్మికులను శ్రమ దోపిడీ చేయడం, బానిసలుగా చేయడం దుర్మార్గమని ఈ పాలకుల వ్యతిరేక విధానాలపై మరింత తీవ్రమైన ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసీ మండల నూతన కమిటీ ఎన్నిక ఏఐటియుసి మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఏలియా, తాలూకా,తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా లక్ష్మన్న, నాగేంద్ర, నాగరాజు, సహాయ కార్యదర్శులుగా మహాలక్ష్మి, మారుతి, సెంట్రింగ్ రాజు, కోశాధికారిగా ధనుంజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా సమితి సభ్యులు సూర్యచంద్రుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, ఏఐటీయూసీ నాయకులు ఇమ్మానుయేల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐటియుసీ నాయకులు బాలు, గోపి, మధు, చిరంజీవి, శ్యామ్ బాబు, నాగేంద్ర, శ్రీనివాసులు, రామదాసు, శివ, విధాత, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు






**మహానంది, పల్లె వెలుగు**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అంకితభావంతో సేవలందిస్తున్న పలువురు కార్యకర్తలు, నాయకులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘన సత్కారం చేశారు. ఆదివారం ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహానంది మండలంలోని ఐటీడీపీ కార్యకర్తలు సతీష్, ఇర్ఫాన్, వీరేష్ నాయకులు మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి లను ఘనంగా శాలువలు, పూలమాలలతో సన్మానించారు. సేవలను ప్రజల్లోకి తీసుకెళ్తూ..పార్టీ ప్రతిష్ట కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకులను సత్కరించి గౌరవాన్ని చేకూర్చారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా వారందరూ కూడా పార్టీ కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఇంద్రనగర్‌లో టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు

**పార్టీ జెండా ఆవిష్కరణతో ఉత్సాహంగా కార్యకర్తలు**

**భవిష్యత్తు విజయాలకు సంకల్పం చేసిన టిడిపి శ్రేణులు**

**ఆదోని రూరల్ (పల్లె వెలుగు)**



ఆదోని పట్టణంలోని ఇంద్రనగర్ వార్డులో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, వార్డు ఇంచార్జ్ ఐసి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఉదయం నుంచే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, టిడిపి స్థాపక నాయకుల సేవలను స్మరించుకున్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, టిడిపి ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా నిలిచిందని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇకపై కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని కార్యకర్తలు సంకల్పం చేశారు. యువతను పార్టీ వైపు ఆకర్షించడంతో పాటు, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ బలాన్ని పెంచే దిశగా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. వేడుకలు ఇంద్రనగర్ ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో వలి, ఉప్పర శాంతమూర్తి, వడ్డే హనుమంతు, లక్ష్మమ్మ నగర్ రంగ నాయుడు, జిలేబి శంకర్, కొమ్ము రమేష్, కొమ్ము పెద్ద హనుమంతు, మౌలాలి, ఎరుకుల మస్తాన్,గౌస్, వాల్మీకి మేస్త్రి కృష్ణ, బాలు యాదవ్, రాజేష్, అంగడి కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై యుద్ధోన్మాదాన్ని ఆపాలి -అఖిలపక్షం డిమాండ్

**రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం డిమాండ్**

**తిరుపతి సిటీ : పల్లెవెలుగు (మార్చి 29)**




అమెరికా, ఇజ్రాయిల్ ఏకపక్ష నిర్ణయంతో ఇరాన్‌పై కొనసాగిస్తున్న దుర్మార్గమైన యుద్ధోన్మాదాన్ని ఆపాలని, మానవత్వం ఉన్న ప్రతి మనిషి ఈ యుద్ధాన్ని ఖండించాలని రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజాసంఘాలు ముక్తకంఠంతో కోరాయి. తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో ఆదివారం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు పి.వెంకటరత్నం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి మాట్లాడారు.

# బేతంచెర్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి ప్రశిక్షణ తరగతులు



**పల్లెవెలుగు బేతంచెర్ల (మార్చి 29):---**



ఆదివారం 29 2026, ఉదయం 9:30 గంటల నుండి స్థానిక జ్ఞాన సరస్వతి జూనియర్ కాలేజ్ నందుఈ ప్రశిక్షణ కార్యక్రమం బేతంచెర్ల మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మరియు ప్రశిక్షణ కన్వీనర్ గాజుల రమేష్ బాబు, మోహన్ రావు, రవి శంకర్ నాయుడు హరి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి వివరించి బిజెపి పార్టీ అభివృద్ధికి బేతంచెర్ల మండలం తోడ్పడాల నిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఒంటెద్దు కిరణ్, శివకృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, ప్రశిక్షణ వక్తలు డాక్టర్ మురళీధర్,దీయఎఎ కొట్టి మల్లికార్జున, వీరేష్ బాబు, బేతంచర్ల మండల కమిటీ టౌన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రశిక్షణలో బూతు స్థాయి నుంచి కార్యకర్తల నిర్మాణం, సోషల్ మీడియా ప్రభావం వివిధ పార్టీ సంస్థాగత విషయాల గురించి కార్యకర్తలకు వివరించి ప్రశిక్షణ జయప్రదం చేశారు.

# డోన్ నియోజకవర్గంలో రూ. 34 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పేదలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**

**పల్లె వెలుగు -డోన్**



ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక గొప్ప వరమని డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వివిధ ఆరోగ్య సమస్యలు మరియు అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ. 34,00,000 (ముప్పై నాలుగు లక్షల రూపాయల) విలువైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీదైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని అన్నారు. అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు మరియు ఇతర సంక్షేమ కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంపిణీ చేసిన భారీ మొత్తంతో తమకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వలసల రామకృష్ణ, కేశవయ్య గౌడ్, వెంకటరమణ గౌడ్,శేష్ పణి గౌడ్ పాల్గొన్నారు.

# నేడు కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిూస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

పల్లె వెలుగు



## రేపటితో ముగియనున్న ఏ.పీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి దరఖాస్తు తేదీ

**బేతంచెర్ల పల్లెవెలుగు (మార్చి 29):--**

బేతంచెర్ల మండలంలోని స్థానిక గోరుమానుకొండ ఏ.పీ. మోడల్ స్కూల్ నందు ఆరో తరగతికి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులకు రేపటితో అనగా31.03.2026 తో ఆఖరు తేదీ అని ప్రిన్సిపాల్ టి. మరియ దాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరవ తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక కాబడిన విద్యార్థులకు ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యా బోధన అందుబాటులో ఉంటుందని, బేతంచెర్ల మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకుంటున్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 12వ తేదీ నాడు ఏపీ మోడల్ స్కూల్ గోరుమానుకొండ నందు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యాబోధన ప్రారంభమవుతుందని తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు అగ్రహారంలో ఘన నిర్వహణ



**పోరుమామిళ్ల, మార్చి 29 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల మండలం సిద్ధారం పంచాయతీ అగ్రహారంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి భూతి ఇంచార్జ్ 88 మరియు సిద్ధారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ కటారి వెంకట కృష్ణయ్య యాదవ్, తిరుపతి చిన్న వీరయ్య, కటారి వెంకటయ్య, మోపురి చిన్న ఓబులేసు, మూడెం గురుస్వామి, ఉమ్మగిరి ప్రతాప్, తిరుపతి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పేద ప్రజల అభివృద్దే టిడిపి లక్ష్యం:రవీంద్రారెడ్డి



**కాశినాయన మండలం మార్చి 29(ఆంధ్ర పత్రిక )**

కాశినాయన మండలం బాలయపల్లె,గంగనపల్లె, ఉప్పులూరు గ్రామాలలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్న నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపిని స్థాపించారన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమాల్లో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టిడిపికి దక్కిందన్నారు. ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా నిలిచారన్నారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాలు, మొదలైన ఏర్పాట్లు చేసిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందన్నారు. ఎన్టీ రామారావు స్ఫూర్తితో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం నూతన వరవడులు సృష్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ పల్లె గ్రామ టిడిపి నాయకులు కృష్ణారెడ్డి,నాగసుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఓబయ్య, గంగనపల్లె టిడిపి నాయకులు రామసుబ్బారెడ్డి, ఎం. సుబ్బయ్య, పీరవలి,అల్లా ప్రకాష్, గుర్రప్పుడు,కొండారెడ్డి రోసిరెడ్డి, ఉప్పులూరు టిడిపి నాయకులు పోలిరెడ్డి, రమణారెడ్డి, కొండారెడ్డి, లింగారెడ్డి, శ్రీను, రోశయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**ముఖ్య అతిధిగా పాల్గొన్న బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నగర్ నందు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్, వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు మా వార్డు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. ఆనాడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారు అని ఈనాడు పార్టీ సిద్ధాంతాలను, గౌరవాలను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెడుతున్నారు అని ఆయన అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ,మా స్థానిక మంత్రి అడుగుజాడలో మేము అందరం నడుచుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని ఆయన అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరాఠీ సూరి,తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,సౌభాగ్యవతి, హిమామ్ హుస్సేన్, నారాయణ, ఉమా కాంతయ్య, మేషక్,షబ్బీర్, లక్షమయ్య,ప్రసాద్ రెడ్డి,గౌస్,సురేంద్ర గౌడ్,కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గౌండా ఖలీల్, చందు, మల్లయ్య తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనాభా లెక్కలతో అభివృద్ధి ప్రణాళికలకు బలం




**డిజిటల్ విధానంలో జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు శ్రీకారం.**

**2027 సెన్సస్‌కు సన్నద్ధంగా నంద్యాలలో శిక్షణ కార్యక్రమం ముగింపు.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జనాభా గణన (సెన్సస్) దేశాభివృద్ధికి కీలకమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జనగణన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి, కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి జనాభా గణన ఎంతో అవసరమని తెలిపారు. జిల్లాలో సుమారు 6 లక్షల కుటుంబాలు, 20 లక్షల జనాభా ఉన్నట్లు అంచనా ఉందని చెప్పారు. జనగణనలో వయస్సు ఆధారంగా జనాభా విభజన, యువత సంఖ్య వంటి ముఖ్యమైన వివరాలు సేకరించబడతాయని వివరించారు. ఈ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా, జాయింట్ కలెక్టర్ అడిషనల్ సెన్సస్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని, తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్లు ఛార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తారని తెలిపారు. శిక్షకులను వారి అనుభవం, బోధనా నైపుణ్యాలు మరియు గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా ఎంపిక చేసినట్లు చెప్పారు. 2027 జనగణన ప్రక్రియ 2025 ఫిబ్రవరి నుండి దేశవ్యాప్తంగా ప్రారంభమై 15 నుండి 20 రోజుల పాటు కొనసాగనుందని తెలిపారు. ముందుగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ నిర్వహించి, ప్రతి గృహానికి ప్రత్యేక సెన్సస్ హౌస్ నెంబర్లు కేటాయిస్తారని చెప్పారు. జనగణన కోసం మొత్తం ప్రాంతాన్ని బ్లాకులుగా విభజిస్తారని, ప్రతి బ్లాక్‌లో సుమారు 200 ఇళ్లు, 700 నుంచి 800 మంది జనాభా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తారని వివరించారు. భౌగోళిక పరిస్థితుల ఆధారంగా ఈ పరిమాణంలో మార్పులు ఉండవచ్చని, ముఖ్యంగా చెంచు గూడెంల వంటి ప్రాంతాల్లో ఇళ్ల మధ్య దూరం ఎక్కువగా ఉన్నప్పటికీ ఒకే బ్లాక్‌గా పరిగణించాల్సి వస్తుందని చెప్పారు. హౌస్ లిస్టింగ్ అనంతరం ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈసారి మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండైనా తమ గృహ వివరాలను జియో ట్యాగ్ చేసి నమోదు చేయవచ్చని, అనంతరం ఫీల్డ్ అధికారులు వాటిని ధృవీకరిస్తారని వివరించారు. ఇప్పటి వరకు పేపర్ ఆధారిత విధానంలో నిర్వహించిన జనగణనను ఇకపై పూర్తిగా డిజిటల్ విధానంలో సాఫ్ట్‌వేర్ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 78 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో, 22 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని చెప్పారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో (జి డి బి) వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా 42 శాతం, సేవారంగం 39 శాతం, పారిశ్రామిక రంగం 19 శాతం ఉందని వివరించారు. జనగణన ప్రక్రియలో మానవ వనరుల పాత్ర అత్యంత కీలకమని, గణన నిర్వహించే సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించడం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, మాస్టర్ ట్రైనర్లు విష్ణు, మాధురి, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లించని మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు

**కర్నూలు నగర వ్యాప్తంగా ముమ్మర వసూళ్లు**

**గృహాలకు మున్సిపల్ సేవల నిలిపివేత**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**





కర్నూలు నగరంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల చెల్లింపులను జాప్యం చేస్తున్న మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు ప్రక్రియ వేగవంతం అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండటంతో, రెవెన్యూ విభాగ సిబ్బంది పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. 50 శాతం వడ్డీ రాయితీ సదుపాయాన్ని వినియోగించుకునేలా పన్నుదారులకు సూచిస్తున్నారు. ప్రతి రోజూ కోటిన్నరకు పైగా వసూళ్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అధిక బకాయిలు ఉన్న పన్నుదారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, వారి ఆస్తుల జప్తు చర్యలు చేపడుతున్నారు. గృహాలకు తాగునీటి సరఫరా వంటి నగరపాలక సేవలను నిలిపివేయడం వంటి చర్యలు కూడా కొనసాగుతున్నాయి. ఆదివారం సైతం పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. కమిషనర్ పి.విశ్వనాథ్, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో పన్నుల వసూళ్లు కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పన్నుదారులు సహకరించాలని కోరారు. 31 తరువాత సైతం ఆస్తుల జప్తు చర్యలు కఠినంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# గడివేముల మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు






**పల్లె వెలుగు దిన పత్రిక గడివేముల**

గడివేముల అన్ని గ్రామాలలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే గౌరు చరీత రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలతో, నాయకులతో గ్రామాలను కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని అన్నారు. నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించి పేదరిక నిర్మూలనకు పాటుపడ్డారని, బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా ముందుకు తెచ్చారని, కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. పేదలకు కిలో బియ్యం ఒక 1రూపాయి చొప్పున అందించిన ఘనత అన్న ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఆ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఆకర్షణీయంగా ఉందని , రైతులు పంటలు సాగు చేసుకునేందుకు తెలుగుదంగా, ఎస్ ఆర్ బి సి తదితర సాగునీటి ప్రాజెక్టులను అందించారని తెలిపారు.అదే రీతిలో మామగారి అడుగుజాడల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ చూపిన ఆదర్శ బాటలో పయనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పేదలకు ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ పెట్టి పేదల ఆకలి తీర్చిఆదుకున్న మహానుభావుడు మన చంద్రబాబు నాయుడు, సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ ఆంధ్రప్రదేశ్ ను హైటెక్ విధానంలో నడిపే విధానంలో ఉండాలని తపనతో అమరావతిని నిర్మాణం చేపట్టిన నాయకుడు చంద్రన్న అని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి అదేవిధంగా రైతులకు అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమాన్ని అన్ని విధాల ఆదుకోవడంతో ప్రభుత్వం మరియు రైతులుసస్యశ్యామలంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంచాలకట్ట మురళీమోహన్ రెడ్డి, పెసరవాయి అగ్రికల్చర్ స్టేట్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి, తుం బలేశ్వర్ రెడ్డి బూజానురు, టిడిపి మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి రామచంద్రారెడ్డి , గడివేముల సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి,బొల్లవరం బత్తుల సుభద్రమ్మ, దుర్వేసి అంగజాల గీత యాదవ్ ,బిలకల గూడూరుగ్రామ తెదేపా అధ్యక్షుడు షేక్ ఆజం. రాష్ట్ర మైనారిటీ తెదేపా కార్యదర్శి. గడివేముల మండల తెదేపా ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్. మైనారిటీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రఫీక్. మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి. సీనియర్ నాయకులు జయప్రకాశ్ రెడ్డి. మరియు సీనియర్ నేత జయంత్ రెడ్డి. వీరి ఇరువురు పాల్గొని ప్రసంగించారు. పార్టీలో ఉన్న సీనియర్ కార్యకర్తలకు పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు తెదేపా కూటమి సభ్యులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పొదుపు లక్ష్మి మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్, మెడికల్ సీట్ల పేరుతో సైబర్ మోసాలు : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**అడ్మిషన్ గ్యారంటీ, తక్కువ ఫీజుతో సీటు కల్పిస్తాశీ అంటూ అమాయక విద్యార్థులు, తల్లిదండ్రులకు సైబర్ నేరగాళ్ల మోసాలు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



ఇంజనీరింగ్, మెడికల్ మరియు బీటెక్ సీట్ల పేరుతో అడ్వాన్స్ పేమెంట్లు తీసుకుంటూ జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కొందరు సైబర్ నేరగాళ్లు ప్రముఖ కళాశాలలు, విశ్వవిద్యాలయాల పేరుతో ఫోన్ కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా సంప్రదిస్తూ "మేనేజ్‌మెంట్ కోటా సీట్ల " పేరుతో అడ్వాన్స్ బుకింగ్ డబ్బులు అడిగి మోసాలు చేస్తారన్నారు.అడ్మిషన్ గ్యారంటీ, తక్కువ ఫీజుతో సీటు కల్పిస్తామని చెప్పి అమాయక విద్యార్థులు, తల్లిదండ్రులను మోసాలు చేస్తున్న ఘటనలు ఎరుగుతున్నాయన్నారు . జిల్లా ప్రజలకు ఎస్పీ సూచనలు... ఏ కళాశాల సీటు కోసం అయినా అధికారిక వెబ్‌సైట్ లేదా కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారానే దరఖాస్తు చేయాలి. లి ఫోన్ కాల్స్ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చిన ఆఫర్లను నమ్మి డబ్బులు పంపవద్దు. వ్యక్తిగత బ్యాంక్ వివరాలు, ాాలు ఎవరికీ ఇవ్వకూడదు. అనుమానాస్పద లింకులు,ాాఖ ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దు. ఎవరైనా సైబర్ మోసానికి గురి అయితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలి లేదా ఞఞ.ఞఎవతీఞతీఅఎవ.ర్తశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. జరిగిన సైబర్ నేరం గురించి వెంటనే లేదా ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని కర్నూలు ఎస్పీ తెలిపారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, కేవలం అధికారిక విధానాల ద్వారానే అడ్మిషన్లు పొందాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# క్రైస్తవులు మట్టల ఆదివారం (పామ్ సండే) వేడుకలను ఘనంగా నిర్వహించారు







**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

మండలంలోని క్రైస్తవులు మట్టల ఆదివారం పురస్కరించుకొని క్రీస్తు గురించి ఏసుక్రీస్తు చర్చి పాస్టర్స్ రెవ"టి.జాషువా, మరియు రెవ" కే. రాజు(గడివేముల, పెసర వాయి ఏబీ ఎం చర్చి పాస్టర్లు) ఏసుక్రీస్తు గురించి వారి వివరిస్తూ యెరూషలేము ప్రవేశాన్ని గుర్తుచేసుకుంటూ, ఈత మట్టలను చేతబూని ప్రత్యేక ప్రార్థనలు, ఊరేగింపులు (ర్యాలీలు) నిర్వహించారు. గడివేముల ఏబీఎం , సి ఎస్ ఐ, మండలంలోని అన్ని చర్చ్ ప్రాంతాల్లో ఈ వేడుకలు జరిగాయి. ఈ పవిత్ర వారంతో ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. వేడుకల విశేషాలు: ప్రత్యేక ప్రార్థనలు: చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. ర్యాలీలు: ఖర్జూర, ఈత మట్టలను పట్టుకుని క్రైస్తవ సోదరులు పట్టణ పురవీధుల్లో ర్యాలీలు జరిపారు. సుమారు 2,000 ఏళ్ల క్రితం యేసుక్రీస్తు గాడిదపై యెరూషలేములోకి ప్రవేశించిన సందర్భంగా ఈ పండుగను జరుపుకుంటారు. ప్రజలు తమ వస్త్రాలు, మట్టలను పరిచి ఆయనను రాజుగా స్వీకరించిన రోజును ఇది గుర్తుచేస్తుంది. 40 రోజుల ఉపవాసం చేపట్టి ఎంతో ప్రభుత్వంగా క్రీస్తును ఆరాధిస్తారు, అదేవిధంగా మట్టల ఆదివారం వరకు ఉన్న 40 రోజుల ఉపవాస, ప్రార్థనా దినాలు ఈ పండుగతో ముగుస్తాయి, చర్చిల్లో ఈ పండుగ యేసుక్రీస్తు శ్రమల వారానికి, ఈస్టర్ పండుగకు సంకేతంగా నిలుస్తుంది పాస్టర్లు వాక్యము ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ యవనస్తులు సంఘ పెద్దలు ,స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# టి.డి. పి 44వ ఆవిర్భావ దినోత్సవం: పోరుమామిళ్ల కార్యకర్తల ఉత్సాహం



**పూర్వకళ్ళ మార్చి 29 ( పల్లె వెలుగు )**

పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని అంబేద్కర్ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఎగరవేత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ, కలవకూరి శివకుమార్, గురప్పస్వామి గుడి చైర్మన్ మల్లికార్జునరెడ్డి, రావూరి నాగభూషణం, కలవకూరి పాపయ్య, చెరుకూరి కేశవ, నాయకులు నాయబ్,. నాగేంద్ర, మురళి, సుధాకర్, సురేష్, కిరణ్, బద్రి, ఏసురత్నం సహా విభిన్న నేతలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ద్వారా పార్టీ సార్ధకత, కార్యకర్తల ఉత్సాహం మరియు ప్రజల మధ్య పార్టీ గౌరవాన్ని ప్రదర్శించడమే ప్రధాన ఉద్దేశంగా ఉంది.

# ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి తిరుమల శ్రీవారి లడ్డూలు సిద్ధం

**85 వేల లడ్డూల ప్యాకింగ్‌లో పాల్గొన్న 300 మంది శ్రీవారి సేవకులు**

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి: తిరుమల, 2026 మార్చి 29:**





ఏప్రిల్ 01వ తారీఖున ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూలు సిద్ధమయ్యాయి,తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ – 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను ఆదివారం టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది,ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ అధికారి మరియు డిప్యూటీ ఈవో (పరకామణి ఇన్‌ఛార్జ్) శ్రీ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంట వరకు నిరంతరాయంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్. నాయుడు, ఈవో శ్రీ ఎం. రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు సుమారు 200 మంది మహిళా సేవకులు, 100 మంది పురుష సేవకులు కలిసి ఐదు గంటలపాటు అంకితభావంతో సేవలందించారని తెలిపారు. లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ శ్రీవారి సేవా సదన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ప్రశుద్ధ పేతురు-పరిశుద్ధ పౌలు దేవాలయం వద్ద ఘనంగా మ్రాను కొమ్ముల ఆదివారపు వేడుకలు





**కలసపాడు, మార్చి 29 ( పల్లె వెలుగు)**

మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ప్రశుద్ధ పేతురు–పరిశుద్ధ పౌలు దేవాలయం లో ఘనంగా మ్రాను కొమ్ముల ఆదివారపు వేడుకలు నిర్వహించబడ్డాయి. ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్ ఈ సందర్భంగా గుడ్ ఫ్రైడేకు ముందున్న ఆదివారం మ్రాను కొమ్ముల ఆదివారమని వివరించారు. యేసు ప్రభువు యెరూషలేములో విజయోత్సవంతో ప్రవేశించిన దినం కావున, శిష్యులను "బేత్పగే" గ్రామానికి పంపి గాడిద కట్లు తెరిచి రానిచ్చిన కథను చెప్పారు. జనులు తమ వస్త్రాలు నేలపై పరచి, ఖర్జూర మట్టల కొమ్మలు చేతబూని హోసన్న హోసన్నా అంటూ యేసును స్వాగతించారు. ఈ వేడుకలో చర్చిలో భక్తులు, గురువులు మట్టలు పట్టుకొని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ప్రెస్బిటర్లు రెవరెండ్ సింగమాల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్ సంయుక్తంగా భక్తులకు ప్రత్యేక ప్రార్థనలు అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కిషోర్, సైమన్, రత్నరాజు, కమలాకర్, ప్రసన్న, మేరీ ప్రసన్న, కీర్తి కావేరి, మేరమ్మ, వసంత కుమారి, యేసుదాస్, డేవిడ్, దయామూర్తి, సాల్మన్, జాకబ్, రవి క్రీస్తుదారి, స్టీఫెన్, సంగీతరావు, కారు ప్రవీణ్, సుధానంద్, సునీల్, ప్రభుకుమార్, లూక్, వినీల, విజయ జ్యోతి, నిర్మల దయానిధి, గీతారూత్, స్వరూప, సలోమి, జెసింత, నాగరాణి, రత్న సుభాషిణి, సునీత, సంధ్య రాణి, సంఘ సభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ యూత్ మరియు వివిధ ప్రాంతాల విశ్వాసులు పాల్గొన్నారు. ఈ వేడుక ద్వారా యేసుప్రభువుని గౌరవించడం, ప్రజలలో విశ్వాసం మరియు సంప్రదాయాల ఉత్సాహాన్ని ప్రదర్శించడం జరిగింది.

# శిథిలావస్థలో గ్రామ రక్షణ రక్షణ కవచాలుగా నిలిచినపురాతన కోట బురుజులు

**దొర్నిపాడు మార్చి 29 పల్లె వెలుగు న్యూస్**



శతాబ్దాలుగా గ్రామాల రక్షణ కవచాలుగా నిలిచిన పురాతన కోటబురుజులు శిథిలావస్థకు చేరుతున్నాయి. పురాతన బురుజులపై పాలకులు అధికారులు నిర్లక్ష్యం వహించడంతో చరిత్రకు సాక్ష్యంగా ఉండాల్సిన కోటబురుజులు శిథిలావస్థకు చేరి ముళ్ళపదలతో దర్శనమిస్తున్నాయి, దొర్నిపాడు మండలంలోని కిష్టిపాడు గ్రామంలో శతాబ్దాల చరిత్రను గుర్తుచేసే పురాతన బురుజుప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని గ్రామ ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయి,అప్పటి పాలకులు గ్రామాన్ని శత్రువుల దాడుల నుండి రక్షించేందుకు, గ్రామ పరిస్థితులను పర్యవేక్షించేందు కు గ్రామ మధ్యభాగంలో ఈ బురుజులను నిర్మించినట్లు పెద్దలు చెబుతున్నారు. కాలక్రమేణా ఇవి గ్రామ చరిత్రకు ప్రతీకలుగా నిలిచినా, ప్రస్తుతం పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారాయి. గ్రామానికి రక్షణ కవచాలుగా నిలిచిన ఈ బురుజులు అప్పట్లో గ్రామ భద్రతకు ఎంతో కీలకంగా ఉండేవని స్థానిక పెద్దలు పేర్కొంటున్నారు. బురుజులపై నుంచి చుట్టుపక్కల ప్రాంతాలను గమనిస్తూ గ్రామాన్ని రక్షించుకునే విధంగా వాటిని నిర్మించారని చెబుతున్నారు. అయితే కాలగమనంలో పాలకుల నుండి అధికారుల నుండి సరైన సంరక్షణ లేకపోవడంతో బురుజు కట్టడాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. బురుజు పై భాగాన పిచ్చిమొక్కలతో కప్పుకుపోయి, వాటివేర్లుగోడల మధ్యకు పోవడంతో రాళ్లు సడలిపడి కింద పడుతున్నాయని గ్రామసులు చెబుతున్నారు. చారిత్రక కట్టడాలు భవిష్యత్తు తరాలకు గ్రామ వారసత్వాన్ని గుర్తుచేసే ప్రతీకలుగానిలుస్తాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పురాతన కట్టడాలను పునరుద్ధరించి భవిష్యత్ తరాలకు గుర్తుఉండే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు











## అంబరాన్నంటిన సంబరాలు.

**ఆదోని(పల్లె వెలుగు):**

ఈరోజు పట్టణం మరియు అన్ని గ్రామాలలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు వేరకు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొంక మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలతో, నాయకులతో అన్ని గ్రామాలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని అన్నారు.పురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించి పేదరిక నిర్మూలనకు పాటుపడ్డారని, బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా ముందుకు తెచ్చారని, కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. పేదలకు కిలో బియ్యం ఒక 1రూపాయి చొప్పున అందించిన ఘనత అన్న ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఆ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఆకర్షణీయంగా ఉందని , రైతులు పంటలు సాగు చేసుకునేందుకు తెలుగుదంగా, ఎస్ ఆర్ బి సి తదితర సాగునీటి ప్రాజెక్టులను అందించారని తెలిపారు.అదే రీతిలో మామ అడుగుజాడల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ చూపిన ఆదర్శ బాటలో పయనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పేదలకు ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ పెట్టి పేదల ఆకలి తీర్చిఆదుకున్న మహానుభావుడు మన చంద్రబాబు నాయుడు, సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ ఆంధ్రప్రదేశ్ ను హైటెక్ విధానంలో నడిపే విధానంలో ఉండాలని తపనతో అమరావతిని నిర్మాణం చేపట్టిన నాయకుడు చంద్రన్న అని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి అదేవిధంగా రైతులకు అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమాన్ని అన్ని విధాల ఆదుకోవడంతో ప్రభుత్వం మరియు రైతులుసస్యశ్యామలంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, రంగస్వామి నాయుడు, యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, వెంకటేష్ చౌదరి, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప మరియు కార్యక్రమంలో పార్టీ అభిమానులు తెదేపా కూటమి సభ్యులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పొదుపు లక్ష్మి మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి కోసం పుట్టిందే తెదేపా





## సి బెళగల్ లో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భవ దినోత్సవం

**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 29**

తెలుగువారి ఆత్మగౌరానికి ప్రతీక పేదప్రజల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని సి బెళగల్ మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.సి బెళగల్ మండలోని ఎన్టీఆర్ పార్కు నందు ఆదివారం మండలం కన్వీనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప ఎంపీటీసీ ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగాఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పార్టీ పతాక ఆవిష్కరణ చేసి అనంతరం అందరికి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ఎన్టీ రామారావు చరిత్ర సృష్టించారని అన్నారు.సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు.ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు .పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని.మహిళలకు ఆస్తిలో వాటా,రెండు రూపాయలకు కిలో బియ్యం,వంటి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ.మండల కన్వీనర్ చంద్రశేఖర్.సింగల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప.ఎంపీటీసీ ఈరన్న గౌడ్. భీమన్న. సింగల్ విండో డైరెక్టర్ ముడుమాల ఆర్ పౌలు.ఐ టీడీపీ అధ్యక్షులు నల్లారెడ్డి. కోడుమూరు తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ.గౌస్.టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెట్టేకల్ లో ఘనంగా టిడిపి44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు







**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ముందుగా జెండా ఆవిష్కరణ అనంతరం సీనియర్ నాయకులు అయినటువంటి పాలక్షి రెడ్డి యాదవ్ , బలిజ చంద్రశేఖర్, బోయ చిన్న అయ్యన్న, రాధా కిసాన్ సింగ్, రవి యాదవులను మహేష్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మహేష్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల అభ్యున్నత కోసమే తెలుగుదేశం పార్టీని స్వర్గీయ తారక రామారావు ఏర్పాటు చేసి, నేడు దేశ చరిత్రలోనే తెలుగు ప్రజల గుండెచప్పుడే ఈ తెలుగుదేశం పార్టీ అనే విధంగా ముందుకు సాగుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు మామ ఏర్పాటు చేసిన పార్టీని తన భుజస్కందాలకు వేసుకొని నేటి నేటి వరకు కార్యకర్తల అండగా నిలుస్తూ మీకు నేనున్నానంటూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకుపోతున్నారు. అదే బాటలో తనయుడు నారా లోకేష్ కూడా తనదైన శైలిలో కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ స్థానిక పార్టీకి లేని విధంగా టిడిపి పార్టీకి దేశంలో ఆదరణ ఉందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో కూడా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా సైనికులుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహానంద రెడ్డి, రవి యాదవ్,వీరారెడ్డి, శేఖర్ యాదవ్, బోయ లోకేష్, రాము యాదవ్, బోయ తిమ్మప్ప, బోయ రోశప్ప, నాగిరెడ్డి యాదవ్, సుభాన్ భాష, భాస్కర్ యాదవ్, విశ్వనాథ్, చిన్న వీరేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూడిదపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం





**గూడూరు పల్లెవెలుగు మార్చి29**

ఆదివారం గూడూరు మండలం బూడిదపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం గూడూరు మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు జే సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జె.సురేష్ మాట్లాడుతూ తెలుగు జాతి తలెత్తుకుని నిలబడాలనే సంకల్పం ఒక ఉద్యమంగా మారిన రోజు అదే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 44 సంవత్సరాల ఈ మహా ప్రయాణం స్వాభిమానం,సంక్షేమం,సామాజిక న్యాయం, అభివృద్ధి కలిసిన రాజకీయ చరిత్ర ఈ మహా ఉద్యమానికి శ్రీకారం చుట్టిన అన్న నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న ఒకే నినాదంతో ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించారు.సంక్షేమానికి ఆద్యుడిగా పేదల కోసం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రాజకీయాలకు మానవత్వాన్ని జోడించాయి.ఆ ఆత్మగౌరవాన్ని అభివృద్ధి శక్తిగా మలిచిన దూరదృష్టినాయకుడు.నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో ముందుండి భవిష్యత్తును వర్తమానంలోకి తీసుకువచ్చిన విజనరీ నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువగళం యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు మైక్రోసాఫ్ట్ వంటి గ్లోబల్ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడం హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా సమాచార సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టడం తెలుగు నేలను సాంకేతిక ప్రపంచ పటంలో నిలబెట్టిన చారిత్రకనిర్ణయాలు.రైతు కోసం సాగునీటి ప్రాజెక్టులు రైతు బజార్లు,వృద్ధులు మరియు బలహీన వర్గాల కోసం సామాజిక పింఛన్లు,ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం కోసం ఇళ్లు,మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలు,ఇవి కేవలం పథకాలు కాదు లక్షల కుటుంబాల జీవితాలను మార్చింది తెలుగుదేశంపార్టీ.పారిశ్రామిక రంగంలో కి య వంటి అంతర్జాతీయ సంస్థలు భవిష్యత్తు నీటి భద్రతకు పోలవరం ప్రాజెక్టు,ప్రపంచ స్థాయి రాజధాని కలగా అమరావతి అభివృద్ధి దృఢ సంకల్పానికి నిదర్శనాలు.ప్రజల వద్దకే పాలన, ఈ -గవర్నెన్స్ తో పరిపాలనను సులభతరం చేసింది , ర్టీగ్స్ తో విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలిచింది.ఇప్పుడు అదే దిశలో అదే వేగంతో యువ శక్తిగా ముందుకు వస్తున్న నారా లోకేష్ భవిష్యత్తు సాంకేతికతపై దృష్టి పెట్టి క్వాంటం వ్యాలీ గూగుల్ డేటా కేంద్రం అర్సలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులతో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నారు 44 ఏళ్ల పోరాటం ఇంకా ఎన్నో విజయాలకు ఆరంభం మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జీలు, భూత్ ఇంచార్జీలు,యూనిట్ ఇన్చార్జీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,బంగారు.శ్రీనివాసులు,రాముడు,రామాంజనేయులు, భాస్కర్,గోపాల్ రెడ్డి,ఈరన్న,బుగ్గన, కొండయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ఘనంగా టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గూడూరు పల్లెవెలుగు మార్చి 29**



తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం గూడూరు నగర పంచాయతీ పాత బస్టాండ్ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కె. రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ జెండాను ఎగురవేసి,పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపన నుంచి ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిందని పేర్కొన్నారు.పేదలు, రైతులు,మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బోజుగు దానమన్నా,సింగిల్ విండో డైరెక్టర్ రేమాట వెంకటేష్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కోడుమూరు షాషావలి, మల్లాపు బుడ్డంగలి,కుమ్మరిఎల్లయ్య,వాల్మీకి ప్రెసిడెంట్ బాబు, ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్ కర్ణ,నీటి సంఘం అధ్యక్షులు నాయుడు,భాస్కర్ గౌడ్,నాగప్ప యాదవ్,మన్నాన్, నడిపన్న,గౌండ కుమార్,మైనారిటీ సెల్ అధ్యక్షులు సులేమాన్,ఇబ్రహీం కూరగాయలు చాంద్, గిడ్డయ్య,అబ్రహం,దెబ్బసు,తేజ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# గూడూరులో టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఘనంగా నిర్వహించిన చరణ్ కుమార్





**గూడూరు పల్లెవెలుగు మార్చి 29**

తెలుగు దేశం పార్టీ 44వ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని గూడూరు నగర పంచాయతీ పాత బస్టాండ్ ఆవరనంలో 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన తెలుగు యువత పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ మాజి డైరెక్టర్ రాజారెడ్డి టీ.సి.మెంబెర్ చెట్టు కింద సురేష్ మాజి వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు సంగాల మధు వేరే ఆధ్వర్యంలో గూడూరు పాత బస్టాండ్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి బాణ సంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈసందర్భంగా చరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలోనే క్రమశిక్షణకు నీతి నిజాయితీగల పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అని అన్నారు తెలుగు జాతి గుండె చప్పుడును ఢిల్లీకి తెలిసేలాగా చాటి చెప్పిన గొప్ప పార్టీ తెలుగుదేశం పార్టీ తెలిపారు ఇలాంటి పార్టీలు కార్యకర్తలుగా పనిచేస్తున్నందుకు మాకు గర్వంగా ఉందని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాల అందించిన గొప్ప పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగ యువతకు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు ని తెలిపారు రాబోయే రెండు మూడు సంవత్సరాలల్లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండదని ప్రతి పౌరుడికి మహిళలకు అందరూ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిరంతరం పనిచేస్తున్నారని రాబోయే ముందు రోజుల్లో రాష్ట్రాన్ని దేశంలోనే ఒక ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని తెలిపారు కార్యక్రమంలో మాజి రైతు సంగం కార్యదర్శి రేవుల గోవిందు వి.బీ కిషోర్ వాల్మీకి సంగమ్ కార్యదర్శి కొండమీద కేశవులు వర్మ ,మూలగేరి లక్ష్మన్న,అయ్యవారి నాయుడు వడ్డే నాగేష్ వై.నాగరాజు బేతపల్లి మధు నరసింహ సురేంద్ర మనపాడు శ్రీనివాసులు దస్తగిరి అశోక్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ప్రతిపత్తి కోసం నంద్యాలకు బయలుదేరిన ఆర్ఎస్ఎస్ సభ్యులు

**కొలిమిగుండ్ల విలేకరి పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్ :-**



హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆర్ఎస్ఎస్ నంద్యాల ప్రచార వేత్త శ్రీనివాసులు కోరుతూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి మహాయజ్ఞం కార్యక్రమానికి హాజరుకావడానికి కొలిమిగుండ్ల ఖండం నుంచి ఆర్ఎస్ఎస్ సభ్యులు సంద్యాల వైపు బయలుదేరారు. ఈ కార్యక్రమం మార్చి 29వ తేదీ ఉదయం 9:30 గంటలకు సంద్యాల పట్టణంలోని ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని, ఆలయ ఆస్తులను రక్షించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాయజ్ఞానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వసంతాల పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**నంద్యాల ప్రతినిధి. మార్చి 29 (పల్లె వెలుగు ):**

తెలుగువాడి ఎజెండా, పేదవాడి ఆత్మగౌరవ పతాకంగా ఎగిరిన జెండా తెలుగుదేశం జెండా, సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు.. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని దేశంలో నలుమూలల చాటి చెప్పిన అన్న లినందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 44 సంవత్సరములైన శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ ప్రజలందరికీ 44 వసంతాల పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.లయన్ ఇమ్మడి వెంకటరామకృష్ణుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 44వ వసంతాల సందర్భంగా ఈ రోజు 16వ వార్డు ఎస్ బి ఐ కాలని లో తెలుగు దేశం జెండా ఎగురవేసి వార్డు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి యం.వీరేంద్ర సింహ రెడ్డి, చెన్నకేశవ, బద్రి శెట్టి రవికుమార్, క్లస్టర్ ఇంచార్జి భాస్కర్, మిద్దె వెంకట సుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం





**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి 7 గంటలకు శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలో సింహం బలానికి(వహనశక్తి), వేగానికి(శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఏఈ అమర్నాథ్ రెడ్డి మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలిచి,చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**పల్లెవెల్లుగు కోసిగి:**

కోసిగి మండలంలో తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కోసిగి మండల కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భదినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ముందుగా మండల నాయకులు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు.మండల కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి,మాజీ జెడ్పిటిసి అడ్వికేట్ వెంకటేశులు, తోవి రామకృష్ణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సారెడ్డి,మాట్లాడుతూ స్వర్గీయులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 44 సంవత్సరాలు కావడం జరిగిందని,బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచిందని అన్నారు.

# గోదావరి పుష్కరాలకు భారీ ప్రణాళికలు: సీఎం సమీక్ష

- బాసర నుంచి భద్రాచలం వరకు సమగ్ర అభివృద్ధి
- టెక్నికల్ కమిటీతో క్షేత్రస్థాయి పరిశీలనలు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లపై దృష్టి



**హైదరాబాద్, మార్చి 29 పల్లెవెల్లుగు**

2027 జూన్‌లో జరగబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సమావేశ హాలులో ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న ఆలయాలు, పుష్కరఘాట్ల అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘంతో కలిసి విస్తృతంగా చర్చించారు. పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, వాటిపై సీఎం పలు కీలక సూచనలు చేశారు. పుష్కరాల సమయంలో లక్షలాది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ప్రతి అంశాన్ని ముందుగానే ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు ఇంజనీర్లతో ప్రత్యేక టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి 15 నుంచి 20 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ సమగ్రంగా పరిశీలించి పూర్తి అంచనాలతో మంత్రివర్గ ఉపసంఘానికి పంపించాలని సీఎం తెలిపారు. ఉపసంఘం ఆమోదించిన అనంతరం గోదావరి పుష్కరాల సమగ్ర ప్రణాళికపై మంత్రిమండలి తుది నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. పారదర్శకంగా, వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని సీఎం ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం లోపించకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన ఆలయాలు, పర్యాటక కేంద్రాల్లో ఘాట్ల నిర్మాణం, విస్తరణతో పాటు రహదారి, రవాణా సదుపాయాలను మెరుగుపరచాలని చెప్పారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై కూడా సీఎం ప్రత్యేకంగా చర్చించారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు పాల్గొని పుష్కరాల విజయవంత నిర్వహణకు తమ సూచనలు తెలియజేశారు.

# నూతన జనాభా విధానం ఎవరికి లాభం

**అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి: మార్చి 29**



'ఒక్కరు వద్దు, ఇద్దరు ఒకే, ముగ్గురు ముద్దు' అనే నినాదంతో జనాభా నిర్వహణా విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. విస్తృత చర్చల అనంతరం ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తామని కూడా చెప్పారు. ఇంతవరకూ ఉన్న జనాభా నియంత్రణా విధానం స్థానంలో జనాభా విస్తరణా విధానాన్ని ప్రకటించారు. దీనిపై వివిధ కోణాల్లో చర్చ సాగుతోంది. కానీ ఇందులో విస్మరించిన కోణమేమంటే పిల్లల్ని కనేది మహిళలు. ఈ విషయాన్ని నిర్ణయించాల్సింది మహిళలే-అది వారి హక్కు. ఈ అంశం చర్చిస్తున్న వారు మహిళల హక్కు విషయం మినహా అన్నీ చర్చించడం విచారకరమే కాదు. మహిళల హక్కును నిరాకరించే దురుద్దేశం కూడా. ఈ చర్చకు ఆర్.ఎస్.ఎస్ అనుబంధ సంస్థలు చాలా కాలం క్రితమే తెరలేపాయి. ముస్లింలు బహుభార్యత్వం, అధిక సంతానంతో వారి జనాభాను పెంచేస్తున్నారని, హిందువులు సంతానం పెంచి ముస్లిం జనాభాను నిలవరించాలని చెబ్తూ వస్తున్నాయి. దేశంలో పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య పెంపు జనాభా ప్రాతిపదికన ప్రకటించడంతో జనాభా విధానం తీవ్ర వివాదాస్పదమైంది. ఇది ప్రాంతాల వారీ రాజకీయ ప్రాబల్యానికి సాధనమై చర్చకు వచ్చింది. తాజాగా అసెంబ్లీ వేదికగా ఒకరు వద్దు-ఇద్దరు ఒకే-ముగ్గురు ముద్దు అంటూ నూతన జనాభా విధానాన్ని ప్రకటించారు. దీంతో రాష్ట్ర వ్యాప్త చర్చ సాగుతోంది. ఈ చర్చ చేస్తోన్న పాలకులు గతంలో తామే సాగించిన ప్రచారం, పాత జనాభా విధానంపై సమాధానమివ్వాలి. పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని సందర్భాల్లో దేశ సమస్యలన్నింటికీ మూల కారణం అధిక జనాభాయేనని ఢంకా భజాయించేవారు. పేదరికం, నిరుద్యోగుం, కనీస వసతుల లేమిడసమస్య ఏదైనా జనాభాయే కారణమని 'జనాభా నియంత్రణే' పరిష్కారమని చెప్పేవారు. ఆర్థికవేత్త మాల్థస్ చెప్పినట్లు దేశీయ వనరులు 1,2,3,4గా పెరుగుతుంటే జనాభా మాత్రం 1,2,4,8గా పెరుగుతుందని అందుకే జనాభా నియంత్రణ అవసరంగా గుర్తించాలని బోధించేవారు. ఇపుడు వారు చెప్పిన సిద్ధాంతాలకే సమాధానం చెప్పాలి. మన దేశం ప్రపంచంలో ఏ విషయంలోనూ మొదటి స్థానంల్లో లేకున్నా చైనాను అధిగమించి జనాభాలో మొదటి స్థానానికి ఎగుబాకింది. అంటే గుతంలో పాలకులు చెప్పిన జనాభా నియంత్రణా సిద్ధాంతాన్ని వదిలేయడం వల్లే ఈ మార్పు సాధ్యమైంది. గుతంలో అన్ని సమస్యలకు జనాభాయే కారణమన్న సిద్ధాంతం తప్పా లేక అపుడు చెప్పిన సమస్యలన్నీ పరిష్కారమైపోయాయా? చెప్పాలి. ఇపుడు అదే పాలకులు చెప్తున్న జనాభా విస్తరణ సిద్ధాంతం దేశ సమస్యలను ఎలా పరిష్కరిస్తుంది? దేశాభివృద్ధికి ఎలా మార్గమౌతుందో చెప్పాలి. జనాభా నియంత్రణ అయినా విస్తరణ అయినా ఇందుకోసం ఎవరే వాదనలు చేసినా వీరు విస్మరిస్తున్నది మహిళల్నే. పిల్లల్ని కనేది మహిళలు. అపుడు కనాలా, వద్దా, ఎంత మందిని కనాలో నిర్ణయించుకునే హక్కు మహిళలదే. కానీ ఇందులోనూ పురుషాధిక్య భావజాలంతో ఎంతమందిని కనాలో పాలకులే నిర్ణయిస్తున్నారు. మహిళలు గృహిణులుగా ఇంటికే పరిమితం కావాలి. పిల్లల్ని కనాలి. పెంచాలి. ఇదే వారి పనని చాంధసులు, మతోన్మాదులు చెప్తున్నారు. పరాయి మతస్తులైన ముస్లింలు బహు భార్యత్వం, సంతానంతో జనాభా పెరిగిపోయింది. భారతదేశం హిందూ దేశం. కానీముస్లిం జనాభాను పెంచేయడంతో హిందువులు మైనార్టీలైపోతున్నారు. అందుకే హిందువులు ఎక్కువ మందిని కని జనాభాను పెంచి మెజార్టీ హోదాని నిలబెట్టాలంటున్నారు. వీరు చెప్పే లెక్కలు సరైనదో కాదో తేలాలంటే జనాభా లెక్కల సేకరణ జరిగితే వాస్తవాలు వెల్లడౌతాయి. ఆ పని చేయాల్సింది కేంద్ర ప్రభుత్వమే. 1921లో బ్రిటీష్ వారి హయాంలో ప్రారంభమైన జనాభా లెక్కల సేకరణ ప్రతీ పదేళ్లకోసారి సాగుతోంది. 2021లో జరగాల్సినప్పటికీ నేటికీ చేపట్టలేదు. ఈ పని ఎవరు చెయ్యొద్దన్నారు? ఆర్.ఎస్.ఎస్. ఆదేశిత కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణలో సాచివేత స్పష్టం. తమ అవాస్తవ, తప్పుడు లెక్కల బండారం బయటపడ్తుందనే వాయిదా వేస్తున్నారు. 2026 మే నెల నుండి జరిగే జనాభా లెక్కల సేకరణలోనైనా వాస్తవాలు తెలుస్తాయని ఆశించాలి. 2026లో జనాభా లెక్కలు పూర్తయ్యాక దేశంలో పార్లమెంట్ స్థానాల సంఖ్య పునర్విభజన చేయనున్నట్లు ప్రకటించింది. స్థానాల పెంపునకు జనాభా ప్రాతిపదిక కారాదని గుత స్థానాల ఆధారంగా పెంచాలని లేదా మరింత శాస్త్రీయ ప్రాతిపదికన విభజించాలని కోరాలి. ఇక రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన జనాభా విధానం మరిన్ని వివాదాలకు దారితీసింది. ఇద్దరి కంటే ఎక్కువ మందిని కంటే ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు ఇస్తామని, ఉచిత విద్య, పోషణ, శిక్షణ, ప్యాకేజీ, బీమా సైతం కల్పిస్తామంటున్నారు. వీటికోసం ఎక్కువ మంది బిడ్డల్ని కనాలన్నమాట. ఒక్కర్ని కంటేనే బిడ్డల పోషణ, ఉపాధి, విద్య, వైద్యం గ్యారంటీ లేదు. ఇక ఎక్కువ మందిని కంటే అగమ్యగోచరం అని అందరికీ తెలిసిందే. అయినా ఎక్కువ మందిని కనమని చెప్తున్న సి.ఎం కుటుంబం నుండే ప్రారంభించి ఆదర్శంగా ఉండాలని చాలా మంది ఎద్దేవా చేస్తున్నారు. అదే పాలకులు చెప్తున్న జనాభా విస్తరణ సిద్ధాంతం దేశ సమస్యలను ఎలా పరిష్కరిస్తుంది? దేశాభివృద్ధికి ఎలా మార్గమౌతుందో చెప్పాలి. జనాభా నియంత్రణ అయినా విస్తరణ అయినా ఇందుకోసం ఎవరే వాదనలు చేసినా వీరు విస్మరిస్తున్నది మహిళల్నే. పిల్లల్ని కనేది మహిళలు. అపుడు కనాలా, వద్దా, ఎంత మందిని కనాలో నిర్ణయించుకునే హక్కు మహిళలదే. కానీ ఇందులోనూ పురుషాధిక్య భావజాలంతో ఎంతమందిని కనాలో పాలకులే నిర్ణయిస్తున్నారు.ఎంత మందిని కనాలో నిర్ణయించుకునే హక్కు మహిళలదే. కానీ ఇందులోనూ పురుషాధిక్య భావజాలంతో మహిళలు గృహిణులుగా ఇంటికే పరిమితం కావాలి. పిల్లల్ని కనాలి. పెంచాలి. ఇదే వారి పనని చాంధసులు, మతోన్మాదులు చెప్తున్నారు. పరాయి మతస్తులైన ముస్లింలు బహు భార్యత్వం, సంతానంతో జనాభా పెరిగిపోయింది. భారతదేశం ఇంతకూ ఈయన నియోజకవర్గాల సంఖ్య పెంపునకే జనాభాను పెంచమంటున్నారనుకుంటే పప్పులో కాలేసినట్లే. సంతానోత్పత్తి రేటు తగ్గితే శ్రామికశక్తి తగ్గిపోతుందని, అందువల్ల రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా పలు సమస్యలు ఎందుర్కొంటుందంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే వర్గాల అసలు ఆంతర్యమిదే. కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, భూస్వాములు, గ్రామీణ సంపన్న వర్గాలకు కారుచౌకైన శ్రామిక శక్తి కావాలి. తద్వారా శ్రమ దోపిడి సాఫీగా, యథేచ్ఛగా సాగుతుంది. అందుకే జనాభా విస్తరణ విధానం. జనాభా పెరుగుదల వల్ల ఉత్పన్నమయ్యే పేదరికం, నిరుద్యోగండవసతి-విద్య-వైద్యం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు పాలకవర్గాలు ఇప్పటి వరకూ పట్టించుకోనట్లే, పరిష్కరించనట్లే భవిష్యత్తులో కూడా వ్యవహరిస్తాయి. ఇందుకు వారికి ఎటువంటి చింత ఉండదు కూడా. తమ శ్రమ దోపిడీకి కావాల్సింది అపరిమితమైన నిరుద్యోగు సైన్యమే. ఇందుకు పితృస్వామ్య భావజాలాన్ని నిస్సిగ్గుగా స్వీకరిస్తాయి. అందుకే మహిళల్ని పిల్లల్ని కనే యంత్రాలుగా మాత్రమే భావిస్తాయి. అంతిమంగా జనాభా విస్తరణ సిద్ధాంతం వల్ల లాభపడేది దోపిడి వర్గాలు. తీవ్రంగా నష్టపోయేది శ్రామిక వర్గాలు, మహిళలు, దేశ భవిష్యత్తే.జనాభా లెక్కల సేకరణలోనైనా వాస్తవాలు తెలుస్తాయని ఆశించాలి. 2026లో జనాభా లెక్కలు పూర్తయ్యాక దేశంలో పార్లమెంట్ స్థానాల సంఖ్య పునర్విభజన చేయనున్నట్లు ప్రకటించింది. స్థానాల పెంపునకు జనాభా ప్రాతిపదిక కారాదని గుత స్థానాల ఆధారంగా పెంచాలని లేదా మరింత శాస్త్రీయ ప్రాతిపదికన విభజించాలని కోరాలి. ఇక రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన జనాభా విధానం మరిన్ని వివాదాలకు దారితీసింది. ఇద్దరి కంటే ఎక్కువ మందిని కంటే ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు ఇస్తామని, ఉచిత విద్య, పోషణ, శిక్షణ, ప్యాకేజీ, బీమా సైతం కల్పిస్తామంటున్నారు. వీటికోసం ఎక్కువ మంది బిడ్డల్ని కనాలన్నమాట. ఒక్కర్ని కంటేనే బిడ్డల పోషణ, ఉపాధి, విద్య, వైద్యం గ్యారంటీ లేదు. ఇక ఎక్కువ మందిని కంటే అగమ్యగోచరం అని అందరికీ తెలిసిందే. అయినా ఎక్కువ మందిని కనమని చెప్తున్న సి.ఎం కుటుంబం నుండే ప్రారంభించి ఆదర్శంగా ఉండాలని చాలా మంది ఎద్దేవా చేస్తున్నారు. ఇంతకూ ఈయన నియోజకవర్గాల సంఖ్య పెంపునకే జనాభాను పెంచమంటున్నారనుకుంటే పప్పులో కాలేసినట్లే. సంతానోత్పత్తి రేటు తగ్గితే శ్రామికశక్తి తగ్గిపోతుందని, అందువల్ల రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా పలు సమస్యలు ఎందుర్కొంటుందంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే వర్గాల అసలు ఆంతర్యమిదే. కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, భూస్వాములు, గ్రామీణ సంపన్న వర్గాలకు కారుచౌకైన శ్రామిక శక్తి కావాలి. తద్వారా శ్రమ దోపిడి సాఫీగా, యథేచ్ఛగా సాగుతుంది. అందుకే జనాభా విస్తరణ విధానం. జనాభా పెరుగుదల వల్ల ఉత్పన్నమయ్యే పేదరికం, నిరుద్యోగండవసతి-విద్య-వైద్యం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు పాలకవర్గాలు ఇప్పటి వరకూ పట్టించుకోనట్లే, పరిష్కరించనట్లే భవిష్యత్తులో కూడా వ్యవహరిస్తాయి. ఇందుకు వారికి ఎటువంటి చింత ఉండదు కూడా. తమ శ్రమ దోపిడీకి కావాల్సింది అపరిమితమైన నిరుద్యోగు సైన్యమే. ఇందుకు పితృస్వామ్య భావజాలాన్ని నిస్సిగ్గుగా స్వీకరిస్తాయి. అందుకే మహిళల్ని పిల్లల్ని కనే యంత్రాలుగా మాత్రమే భావిస్తాయి. అంతిమంగా జనాభా విస్తరణ సిద్ధాంతం వల్ల లాభపడేది దోపిడి వర్గాలు. తీవ్రంగా నష్టపోయేది శ్రామిక వర్గాలు, మహిళలు, దేశ భవిష్యత్తే.

# ఎల్‌బి నగర్‌లో బీజేపీకి భారీగా యువత చేరికలు

- రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో కార్యక్రమం
- గడ్డి అన్నారం డివిజన్‌లో ఉత్సాహభరిత వాతావరణం
- పార్టీ బలోపేతానికి నాయకుల పిలుపు

**హైదరాబాద్, మార్చి 29 పల్లెవెల్లుగు**



ఎల్‌బి నగర్ నియోజకవర్గం గడ్డి అన్నారం డివిజన్‌లో బీజేపీకి భారీగా యువత చేరికలు జరిగాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరి ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన యువతకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను వివరించి, ప్రజా సేవలో భాగస్వాములు కావాలని నాయకులు సూచించారు. యువత పాత్ర పార్టీ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ పాల్గొన్నారు. అలాగే జీహెచ్‌ఎంసీ మాజీ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, ప్రేమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని కొత్త సభ్యులను అభినందించారు. పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావడం ఆనందకరమని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ చేరికలతో ఎల్‌బి నగర్ ప్రాంతంలో బీజేపీ మరింత బలపడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విస్తరణలో ఈ తరహా కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.

# ప్రజలు సంక్షేమం,అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం





మంత్రాలయం నియోజకవర్గం కోసిగిటౌన్ లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.. ముఖ్య అతిథిగా హాజరై టిడిపి జెండా ఆవిష్కరణ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

పల్లెవెలుగు కోసిగి: మార్చి 29

బడుగు బలహీన వర్గాల కోసమే పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రజలు సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంత్రాలయం నియోజకవర్గం కోసిగి టౌన్ లో 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి స్థానిక స్టేట్ బ్యాంక్ దగ్గర తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు,రైతులు అందరు తెలుగుదేశం పార్టీ పై నమ్మకం తో గత ఎన్నికల్లో అధికారం ఇచ్చింది అని వారు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా ఎక్కువ స్థానాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుస్తారు అని వారు అన్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను ప్రత్యేకంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శేట్టి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, సీనియర్ నాయకులు నాడిగేని తాయన్న,కోండగేనీ వీరారెడ్డి, పంపాపతి,నాడిగేని వీరారెడ్డి, వడ్డే రామయ్య, యస్ సి సెల్ నాయకులు మారేప్ప, శీను,యం పి టి సి సభ్యులు రాజు,చిన్న భూంపల్లి నరసింహులు, జంపాపురం క్రిష్ణా రెడ్డి, పల్లేపాడు చంద్ర, ఆర్లబండ రామాంజనేయులు,చింతకుంట అంపయ్య,సాతునూరు ఉలిగయ్య,బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సల్మాన్ రాజు,రామయ్య, ఉసేని,గిరిని నరసింహులు, నేలకోసిగి మహాదేవ,కోల్మ్ మేన్ పేట వీరారెడ్డి, కామన్ దోడ్డి ఓంకార్, హనుమంతు రెడ్డి,చిన్న భూంపల్లి నీలకంఠ, పెద్ద భూంపల్లి రామకృష్ణ, పర్సాని హనుమంతు, మారేష్,దావిద్,దాదా ఉసేని,ఉప్పర్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పోరాటానికి కవిత మద్దతు

- గత ప్రభుత్వ వైఫల్యాలపై బహిరంగ క్షమాపణ
- సమస్య పరిష్కారం కోసం కఠిన హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 29 పల్లెవెలుగు,

తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నిర్వహించిన ధర్నాకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులకు జాగృతి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో భాగంగా ఉండి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయలేకపోయినందుకు బహిరంగంగా క్షమాపణ కోరారు. ఆ సమయంలో జరిగిన తప్పుల్లో తనకూ భాగం ఉందని అంగీకరిస్తూ, ఉద్యోగులందరిని క్షమించాలని



కోరారు. ఇది రాజకీయంగా అరుదుగా కనిపించే స్వీయ విమర్శగా నిలిచింది. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా సమస్యలను పరిష్కరించే మార్గాలు ఉన్నప్పటికీ, ఏజెన్సీలకు మద్దతు ఇస్తూ ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.(వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మధ్యవర్తి ఏజెన్సీలను తొలగించి, ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించే విధానం తీసుకురావాలని సూచించారు. ఈ విధానం అమలు చేస్తే ఉద్యోగులకు భద్రత, హక్కులు కల్పించవచ్చని తెలిపారు. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల ద్వారా ఎంపికైనప్పటికీ వారికి సరైన హక్కులు, సౌకర్యాలు అందడం లేదని పేర్కొన్నారు. కనీసం ప్రసూతి సెలవులు కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణ అని అన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. హైదరాబాద్ వీధుల్లో భారీ స్థాయిలో ఉద్యోగులు మార్చ్ చేస్తే ప్రభుత్వం వెంటనే స్పందించాల్సి వస్తుందని తెలిపారు. సమస్యకు పరిష్కారం దొరికే వరకు పోరాటం కొనసాగుతుందని, జాగృతి తరపున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్‌కు భారీ చేరికలు

- కాంగ్రెస్‌ను వీడి గులాబీ దళంలోకి నాయకులు
- కేటీఆర్ చేతుల మీదుగా ఆహ్వానం
- ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా చేరికలు

ఆసిఫాబాద్, మార్చి 29

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చేరికలు ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్తగా చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాళ్లపాడు, లింగాపూర్, చిన్న దాంపూర్, పిట్టగూడ, ఎల్లాపూర్ వంటి గ్రామాలకు చెందిన పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు తమ అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. ముఖ్యంగా అనుముల రాకేష్, రెబ్బెన సుధాకర్, జాదవ్ రాజశేఖర్, పవార్ సులోచన, ఆడే సునిత, పవార్ బాబులాల్, నైతం ఛత్రు, లఖ్యా నాయక్ వంటి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్‌లో చేరుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల ద్వారా ఎంపికైనప్పటికీ వారికి సరైన హక్కులు, సౌకర్యాలు అందడం లేదని పేర్కొన్నారు. కనీసం ప్రసూతి సెలవులు కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణ అని అన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. హైదరాబాద్ వీధుల్లో భారీ స్థాయిలో ఉద్యోగులు మార్చ్ చేస్తే ప్రభుత్వం వెంటనే స్పందించాల్సి వస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా బీఆర్ఎస్ పనిచేస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కూడా పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జరిగిన ఈ చేరికలు ఆసిఫాబాద్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.అసెంబ్లీలో అక్రమ మైనింగ్‌పై మాట్లాడేందుకు తమకు అవకాశం ఇవ్వలేదని, అదే సమయంలో సీబీసీఐడీ విచారణ అంటూ ప్రభుత్వం ముందుకు రావడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ అంశంపై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం స్పందించలేదని హరీష్ రావు అన్నారు. నిష్పక్షపాత విచారణ కోసం హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో విచారణపై ప్రజలకు నమ్మకం ఉండదని స్పష్టం చేశారు. దళితుల అంశాన్ని కూడా హరీష్ రావు ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి భారీ నిధులు కేటాయించామని, ప్రస్తుతం ఆ స్థాయిలో కేటాయింపులు లేవని తెలిపారు.

# ఎడ్ల బలప్రదర్శనలకు గుర్తింపు వచ్చేలా ప్రతిపాదనలు

ఒంగోలు జాతి బలప్రదర్శన పోటీల్లో మంత్రి మనోహర్



తెనాలిరూరల్ (గుంటూరు జిల్లా) : మార్చి 29

తెలుగునాట సంస్కృతి, సంప్రదాయాలను ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఇనుమడింపజేశాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పాలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. వీటిని మంత్రి మనోహర్‌తోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు ప్రారంభించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా క్రికెట్ క్రీడకు ఎంత ప్రాముఖ్యత ఉందో ఒంగోలు జాతి గిత్తలతో తెనాలిలో జరుగుతున్న బండ లాగుడు బలప్రదర్శన పోటీలకు అంతటి ప్రాధాన్యత సంతరించుకోవడం విశేషమన్నారు. ఎడ్ల బల ప్రదర్శనల క్రీడలను ప్రభుత్వం గుర్తించేలా ప్రతిపాదనలు చేస్తామని తెలిపారు. ఈ పోటీలతో పాటు పశువుల ప్రదర్శన పోటీలు, వ్యవసాయ వైజ్ఞానిక, ఉద్యాన ప్రదర్శనలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనతో పాటు అనుభవజ్ఞులైన వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. మొత్తం ఏడు కేటగిరిల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ నక్క ఆనందబాబు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, తెనాలి వ్యవసాయ కమిటీ చైర్మన్ తోట దుర్గా ప్రసాద్, వైస్ చైర్మన్ పాలడుగు సురేంద్ర, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు రాజాబాబు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

పార్వతీపురం: పల్లెవెలుగు, మార్చి 29



జిల్లాలో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు గ్రామీణ నీటి సరఫరా పథకం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పిఎంకె రెడ్డి చెప్పారు. క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా ఇప్పటికే అన్ని మంచినీటి బోర్లను తనిఖీ చేసి మరమ్మతు చేశామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా నీటి ఎద్దడి ఉందన్న సమాచారం అందజేస్తే వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖి మాట్లాడారు.శ్రీవేసవిలో నీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న చర్యలు ఏమిటి?జిల్లాలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే అన్ని రకాల చర్యలు చేపట్టాం. క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి మంచినీటి బోరును తనిఖీ చేసి మరమ్మతు పనులు చేశాం. గ్రామపంచాయితీల పర్యవేక్షణలో బాగు చేయించాం. ప్రస్తుతానికి నీటి సమస్యల్లేవు. ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలకు నీటి మట్టం ఆశాజనకంగా ఉంది. ప్రతి మండలంలో 5లక్షల మేర బోరు బావుల మెటీరియల్ కొనుగోలు చేశాం. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు మెటీరియల్‌ను అందుబాటులో వుంచాం. అన్ని గ్రామాల్లో సింగిల్ విలేజ్ కనెక్షన్లు ఉండడంతో చేతి పంపుల అవసరం లేదు .శ్రీజలజీవన్ మిషన్ కార్యక్రమం ఎంతవరకు అమలులో ఉంటుంది?కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ కార్యక్రమాన్ని 2028 మార్చి వరకు పొడిగించింది. ఈలోగా అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా పనులు పూర్తి చేస్తాం.జిల్లాలో జలజీవన్ మిషన్ కింద ఎన్ని శ్రీగ్రామాల్లో పనులు పూర్తయ్యాయి?జిల్లాలో 220 గ్రామాల్లో వందశాతం జలజీవన్ మిషన్ పనులు పూర్తయ్యాయి. మరో 285 గ్రామాల్లో పనులు పురోగతిలో ఉన్నాయి. ఇంకా 150 గ్రామాల్లో పనులు ప్రారంభం కావాల్సి ఉంది.శ్రీజిల్లాలో ఎన్ని రకాల తాగునీటి పథకాలు ఉన్నాయి?జిల్లాలో 7217 చేతి పంపులు ఉన్నాయి. ఇవే కాక 794 సింగిల్ విలేజ్ స్కీంలు, 471 జివిఎస్ఎల్ఆర్ స్కీంలు, 395 సోలార్ పంపులు, 1600 డైరెక్ట్ పంపులు, 11 సిపిడబ్ల్యు స్కీం లు ఉన్నాయి. ఈ పథకాల ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతోంది. ఎక్కడైనా ఏ స్కీం అయినా పని చేయలేదని ఫిర్యాదు చేస్తే వెంటనే మరమ్మతులు చేపడతాం.శ్రీజలజీవన్ మిషన్ కింద చేసిన పనులకు బిల్లులు ఏమేరకు మంజూరు కావాలి?జలజీవన్ మిషన్ కింద చేసిన పనులకు సంబంధించి బిల్లులు రూ.1600 కోట్ల మేర మంజూరయ్యాయి. జిల్లాకు సంబంధించి రూ.22 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల ఆరు కోట్ల మేర విడుదలయ్యాయి.

# అక్రమ మైనింగ్ ఆరోపణలపై తెలంగాణలో రాజకీయ ఉద్రిక్తత

- మంత్రి పొంగులేటిపై తీవ్ర విమర్శలు బీఆర్ఎస్ డిమాండ్లు
- హౌస్ కమిటీ లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ కోరిన హరీష్ రావు.. - కాంగ్రెస్ ప్రభుత్వంపై 20 కుంభకోణాల ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 29 పల్లెవెలుగు,

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసే వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్‌లో పాల్గొన్నారని ఆరోపిస్తూ, ఈ విషయం ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు స్పష్టమైందన్నారు. టీవీల్లో వెలువడిన సమాచారంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కూడా ఈ అంశం బహిర్గతమైందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిపోయిందని, డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని హరీష్ రావు విమర్శించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ అవినీతిపై సీఎం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజాలను దాచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీలో అక్రమ



మైనింగ్‌పై మాట్లాడేందుకు తమకు అవకాశం ఇవ్వలేదని, అదే సమయంలో సీబీసీఐడీ విచారణ అంటూ ప్రభుత్వం ముందుకు రావడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ అంశంపై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం స్పందించలేదని హరీష్ రావు అన్నారు. నిష్పక్షపాత విచారణ కోసం హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో విచారణపై ప్రజలకు నమ్మకం ఉండదని స్పష్టం చేశారు. దళితుల అంశాన్ని కూడా హరీష్ రావు ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై కపట ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దళిత సంక్షేమానికి భారీ నిధులు కేటాయించామని, ప్రస్తుతం ఆ స్థాయిలో కేటాయింపులు లేవని తెలిపారు. దళితబంధు వంటి పథకాల ద్వారా బీఆర్ఎస్ నిజంగా దళితుల అభివృద్ధికి కృషి చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న నేతలపై ఉద్దేశపూర్వకంగా చర్యలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కౌశిక్ రెడ్డిపై జరిగిన చర్యలను ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. అసెంబ్లీలో ఎథిక్స్ కమిటీ వ్యవహారాన్ని కూడా ప్రశ్నిస్తూ, ఇది రాజకీయ కుట్రలో భాగమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక కుంభకోణాలు జరిగాయని హరీష్ రావు ఆరోపించారు. మొత్తం 20 స్కాములపై ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్ వల్ల రాష్ట్ర ఖజానాకు వందల కోట్లు నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఈ అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని, ప్రజల ముందుకు నిజాలను తీసుకువస్తామని స్పష్టం చేశారు.

# మహాలక్ష్మి పథకం మహిళల సాధికారతకు నాంది: మంత్రి పొన్నం ప్రభాకర్

- 290 కోట్ల ఉచిత ప్రయాణాలు రూ.10,000 కోట్ల ఆదా - మహిళల ఆర్థిక స్వావలంబనలో కీలక పురోగతి
- ప్రజా రవాణా వినియోగానికి మంత్రి పిలుపు

హైదరాబాద్, మార్చి 29 పల్లెవెలుగు,

తెలంగాణలో అమలవుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళలు దాదాపు రూ. 10,000 కోట్ల రవాణా ఖర్చును ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఈ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేస్తోందని మంత్రి



పేర్కొన్నారు. గతంలో ప్రయాణానికి ఖర్చు చేసిన మొత్తాన్ని ఇప్పుడు కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఉపాధి అవకాశాల కోసం వినియోగించే స్థితికి మహిళలు చేరుకోవడం పథక విజయానికి నిదర్శనమని అన్నారు. ప్రతిరోజూ లక్షలాది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలకు పట్టణాలకు సులభంగా ప్రయాణించే అవకాశాన్ని ఈ పథకం కల్పించిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా ప్రభుత్వ విధానాలు మహిళా సాధికారతకు బలమైన పునాది వేస్తున్నాయని మంత్రి అన్నారు. మహాలక్ష్మి పథకం ఆ దిశలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న టీజీఎస్ ఆర్టీసీ సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రజలు కూడా ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా వినియోగించాలని కోరారు. మహాలక్ష్మి పథకం కేవలం ఉచిత ప్రయాణ సౌకర్యం మాత్రమే కాకుండా మహిళల గౌరవం, ఆర్థిక భద్రత, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే గొప్ప కార్యక్రమమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఎండాకాలంలో ఆరోగ్యం కాపాడుకోవాలంటే జాగ్రత్తలు అవసరం



- డీహైడ్రేషన్ సమస్యలు పెరుగుతున్న వేళ
- శరీర ఉష్ణోగ్రతలు నియంత్రణకు చిట్కాలు
- సహజ పద్ధతులతో చల్లదనం పొందే మార్గాలు

మార్చి 29 పల్లెవెలుగు,

ఎండాకాలం ప్రారంభమైన వెంటనే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పెరుగుతున్న ఎండల కారణంగా శరీరం డీహైడ్రేషన్‌కు లోనవుతూ అలసట, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, తగినంత ద్రవాలు తీసుకోవడం అత్యంత అవసరం అవుతోంది. శరీర ఉష్ణోగ్రతలను తగ్గించుకోవడానికి కొన్ని సహజ పద్ధతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. రోజూ తాటి బెల్లం కలిపిన నీళ్లు తాగడం, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి చల్లదనం లభిస్తుంది. అలాగే ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దుతిరుగుడు నూనెతో మర్ధన చేసి స్నానం చేయడం ద్వారా కూడా వేడి తగ్గుతుంది. ఇంకా మెంతులు, సోంపు, జీలకర్ర, ధనియాలు వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం ద్వారా శరీరంలో ఉష్ణోగ్రతలను నియంత్రించుకోవచ్చు. రాత్రంతా నానబెట్టిన ఈ పదార్థాల నీటిని తాగడం లేదా మెంతుల పొడి గోరువెచ్చటి నీటితో తీసుకోవడం శరీరానికి చల్లదనం అందిస్తుంది. అదేవిధంగా ఎర్ర మందారం టీ, కుంకుమపువ్వు కలిపిన పాలు కూడా శరీర వేడిని తగ్గించడంలో సహాయపడతాయి. దానిమ్మ గింజలు లేదా దానిమ్మ రసం కూడా శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహకరిస్తాయి. వేసవిలో వేడి పెంచే ఆహారాలను తగ్గించడం కూడా ముఖ్యమే. సరైన ఆహార అలవాట్లు, ద్రవాల వినియోగం ద్వారా ఎండాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు.ఆహారపు అలవాట్లలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల వేసవి తాపాన్ని తట్టుకోవచ్చు. ఈ కాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది కాబట్టి తేలికగా అరిగే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. మసాలాలు ఎక్కువగా ఉన్న పదార్థాలు మరియు వేపుళ్లకు దూరంగా ఉండటం వల్ల కడుపులో మంట వంటి సమస్యలను నివారించవచ్చు. మాంసాహారం కంటే శాకాహారానికి మరియు ఆకుకూరలకు ప్రాధాన్యత ఇవ్వడం ఉత్తమం. రాత్రిపూట తీసుకునే ఆహారం పట్ల మరింత జాగ్రత్త వహించాలి, పడుకోవడానికి కనీసం రెండు గంటల ముందే భోజనం పూర్తి చేయడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. పెరుగు లేదా మజ్జిగను అన్నంలో కలుపుకుని తినడం వల్ల శరీరానికి చలవ చేయడమే కాకుండా ప్రోబయోటిక్స్ కూడా అందుతాయి. వేసవిలో ధరించే దుస్తుల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సింథటిక్ మరియు బిగుతైన దుస్తులకు బదులుగా వదులుగా ఉండే కాటన్ లేదా నూలు దుస్తులను ధరించడం వల్ల చర్మంపై గాలి తగిలి చెమట త్వరగా ఆరిపోతుంది. లేత రంగు దుస్తులు సూర్యరశ్మిని తక్కువగా గ్రహిస్తాయి కాబట్టి ఉష్ణోగ్రత ప్రభావం తక్కువగా ఉంటుంది. చర్మంపై ఎండ ప్రభావం పడకుండా ఉండేందుకు సన్ స్క్రీన్ లోషన్లు వాడటం మరియు కళ్లకు రక్షణగా సన్ గ్లాసెస్ ధరించడం మంచిది. చిన్నపిల్లలు మరియు వృద్ధులు ఎండల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి, ఎందుకంటే వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల త్వరగా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుంది.చివరగా, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండటం మరియు చిన్నపాటి చిట్కాలు పాటించడం ద్వారా వేసవిని సురక్షితంగా గడపవచ్చు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శారీరక శ్రమను తగ్గించుకోవడం మరియు తగినంత విశ్రాంతి తీసుకోవడం ముఖ్యం. ఇంటి పరిసరాల్లో చెట్లు పెంచడం వల్ల వాతావరణం చల్లగా ఉంటుంది.

# చేతి సంచితో ప్లాస్టిక్ నివారణ పై ఇంటింటి ప్రచారం

- చెట్ల ను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం
- వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్



సూర్యాపేట టౌన్ మార్చి 29 పల్లెవెలుగు,

జిల్లా కేంద్రంలోని 17వ వార్డు చింతలచెరువు లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుదాం ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణంను కాపాడదాం అనే అంశంపై చేతి సంచి తో ఇంటింటి ప్రచారం నిర్వహించి వీధి ప్రజలకు ప్లాస్టిక్ నివారణ పై, మొక్కల పెంపకం పై అవగాహన కల్పించి ఇంటింటికి స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ 17వ వార్డు చింతలచెరువు లో చేతి సంచితో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాలుష్య నివారణ, ప్లాస్టిక్ వాడొద్దని చెప్పి,పర్యావరణం పై అవగాహన కల్పించి ప్లాస్టిక్ నివారించి చేతి సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటకిరణ్,అలేఖ్య, బొలిశెట్టి మధు, మిర్యాల వెంకటేశ్వర్లు, సోమ హేమమాలిని, మిట్టపల్లి సువర్ణ లక్ష్మి, యమా రజిని, తల్లాడ రామచంద్రయ్య, సోమ సురేష్, దేవరశెట్టి నాగరాజు, మంచాల శ్యామ్, అరుణ, సురేందర్, గుండా కిరణ్, వెంకట్,సంపత్, సతీష్ బాబు మామిడి శంకర్, బైరబోయిన సైదులు,పవన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యులు సమాజ సేవలో ముందుంటారు: బచ్చు పురుషోత్తం



సూర్యాపేట టౌన్ మార్చి 29 పల్లెవెలుగు,

ఆర్యవైశ్యులు సమాజ సేవకులనీ, తాము జీవిస్తూనే పదిమందికి సహాయ సహకారాలు అందిస్తారని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్సీ భవన్ లో శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా ప్రధమ సర్వసభ్య సమావేశం జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో శ్రీ వాసవి సేవా సమితి స్థాపించి అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులకు సేవలు అందిస్తుందని తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి విద్య, వైద్య పథకం కు ప్రాముఖ్యతనిస్తూ సేవలందించబోతుందని తెలిపారు. కర్మకాండ భవన్, ఉచిత మెడికల్ క్యాంపు, పేద ఆర్యవైశ్య వధువులకు పుస్తెలు మెట్టెలు అందజేయడం, పేద ఆర్యవైశ్యుల కుటుంబంలో మరణించిన వారికి దహన సంస్కార నిధి తో పాటు వేసవిలో చలివేంద్రం ఏర్పాటు, పదవ తరగతి ,ఇంటర్ లో ప్రథమ స్థానం లో నిలిచిన వారికి నగదు పురస్కారం, రక్తదాన శిబిరం ములు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. త్వరలో నూతనంగా కార్యాలయం ఏర్పాటు చేయడం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, మహానుభావుల వర్ధంతి, జయంతి ల తో పాటు ఎన్నో ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు తీర్మానం చేసినట్లు తెలిపారు. సమాజ సేవలో ఆసక్తిగల ఆర్యవైశ్యులు సభ్యులుగా చేరి పేద ఆర్యవైశ్యులకు సేవలందించుటకు ఒక వేదికగా శ్రీ వాసవి సేవా సమితి నిలుస్తుందని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంగా ఉన్న చెన్నై నుండి ప్రత్యేక తెలుగు రాష్టము కొరకు ప్రాణాలను అర్పించిన పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు, యువతకు ప్రేరణ కలిగించే శివాజీ మహారాజ్ విగ్రహన్నీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, మహంకాళి ప్రణీత్, సహాయ కార్యదర్శి కర్నాటి కృష్ణ, కోట శివ, వీరవెల్లి విజయ శంకర్, సభ్యులు పోలా లక్ష్మీనారాయణ, సోమా ధనుంజయ్, శ్రీరంగం రాము, వందనపు వెంకటేశ్వర్లు, బెలిదే అశోక్, బుక్క రమేష్ ,బుద్దా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com